RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :84 || హైదరాబాద్ || శుక్రవారం, ఏప్రిల్ 26, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## యాత్రలో జనసమీకరణపై మల్లాగుల్లాలు

- రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేయాలని డిసైడ్ అయ్యారు కేసీఆర్
- పార్లమెంట్ నియోజకవర్గాల్లో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టేందుకు సన్నదం
- ఎన్నికల్లో పోటీకి కొత్తవారికి అవకాశం ఇవ్వడంతో గుర్రుగా ఉన్న సీనియర్లు
- ఇప్పటికే కొంతమంది పెట్టెబేడా సర్దేసుకుని కాంగ్రెస్‌లో చేరిన నాయకులు
- లోలోన రగిలిపోతున్న ఉన్న ఆ కొందరు నేతలు
- ఇప్పుడు వాళ్లంతా కోవర్టులుగా పనిచేయాలని భావిస్తున్నట్టు టాక్.
- పార్టీలో ఉన్న ఒకరితో ఒకరికి గిట్టక గ్రూపులు కడుతున్న మరికొందరు నేతలు



హైదరాబాద్


పార్లమెంట్ ఎన్నికలకు మరో 3 వారాల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేయాలని డిసైడ్ అయ్యారు కేసీఆర్. పార్లమెంట్ నియోజకవర్గాల్లో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమయ్యారు. కానీ, ఆదిలోనే అడ్డంకి ఏర్పడింది. లోక్ సభ ఎన్నికల ప్రచారంపై కేసీఆర్ అంత ఆసక్తిగా లేనట్లుగా కనిపిస్తోంది. ప్రతీ ఎన్నికలకు ముందు భారీ బహిరంగసభ పెట్టి నగారా మోగించే ఆయన ఈ పార్లమెంట్ ఎన్నికలకు బస్సు యాత్రతో సరిపెడుతున్నారు. దాన్ని కూడా వీలైనంత ఆలస్యంగా చేస్తున్నారు. సోమవారం నుంచి యాత్ర ప్రారంభించాలనుకున్నారు కానీ.. రెండు రోజుల వాయిదా తర్వాత ప్రారంభిస్తున్నట్లుగా తెలిపారు. మే 11వ తేదీ సాయంత్రానికి ప్రచార



## మా మేనిఫెస్టోను చదవండి

- ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే లేఖ
- మీ సొంత వ్యక్తులు కొట్టే చప్పట్లను చూసి మోసపోవద్దని మోదీకి హెచ్చరిక
- మా మేనిఫెస్టోలో చేర్చని అంశాల గురించి మీ సలహాదారులు మీకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని వ్యాఖ్య
- మా న్యాయపత్రాన్ని వివరించేందుకు వ్యక్తిగత భేటీకి సిద్ధమన్న ఖర్గే

## తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారు



- కాంగ్రెస్ నేతలపై షా ఫైర్!
- 12 లోక్‌సభ స్థానాల్లో బీజేపీని గెలిపించండి
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా.
- దేశవ్యాప్తంగా 400కు పైగా స్థానాల్లో కమలాన్ని వికసింపజేయాలి
- కోర్టు వివాదంలో గెలిచి.. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు
- కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారు
- మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తామని హామీ
- తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది

సిద్దిపేట

లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలివస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా సిద్దిపేట సభలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై .



## రెండు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పేపర్ ప్రకటన

- కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ కీలక వ్యాఖ్యలు
- నిర్మాణ సంస్థలతో పాటు అవసరమైతే నేతలకు నోటీసులు ఇస్తామని వెల్లడి
- అవసరమైతే కేసీఆర్‌ను పిలిచి ఈ ప్రాజెక్టుపై కావాల్సిన సమాచారం సేకరిస్తామని స్పష్టీకరణ
- నివేదికల ఆధారంగా, టెక్నికల్ అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారిస్తామన్న కాళేశ్వరం కమిషన్ చైర్మన్



# రిజర్వేషన్ల రద్దే బీజేపీ ఎజెండా

- సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది
- పదేళ్ల ఎన్డీయే పాలనపై గాంధీభవన్‌లో చార్జ్ షీట్ విడుదల చేసిన కాంగ్రెస్
- కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేసి ఎలాగైనా గెలవాలని బీజేపీ చూస్తోందన్న రేవంత్
- కార్పొరేట్ శక్తులకు మోదీ సర్కార్ లొంగి పనిచేస్తుంది
- రిజర్వేషన్లు రద్దు.. బీజేపీ విధానం
- రిజర్వేషన్లు కావాలా?.. వద్దా? అనేదానికి ఈ ఎన్నికలే రెఫరెండం

హైదరాబాద్

దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల రద్దుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పై దుష్ప్రచారం చేసి ఎలాగైనా గెలవాలని బీజేపీ చూస్తోందని అన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే పాలనపై గురువారం గాంధీభవన్ లో చార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...మోదీ సర్కార్ దేశంలోని కార్పొరేట్ సంస్థలకు లొంగిపోయి పనిచేస్తుందన్నారు. గత ప్రధానులందరూ కలిసి రూ.54 లక్షల కోట్ల అప్పులు చేస్తే ప్రధాని మోదీ మాత్రం రూ.113 లక్షల కోట్లు అప్పులు చేశారని చెప్పారు. రైతుల పోరాటంతో నల్ల చట్టాలను ప్రధాని మోదీ వెనక్కి తీసుకున్నారు. అనంతరం, పార్లమెంట్ సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పాల్సి వచ్చిందని సీఎం రేవంత్ గుర్తు



## ప్రధాని మోదీ, రాహుల్‌కు ఈసీ నోటీసులు..

- ఏప్రిల్ 29 లోపు వివరణ ఇవ్వాలని ఆదేశం
- ఎన్నికల కోడ్‌ను మోదీ, రాహుల్ ఉల్లంఘించినందుకు నోటీసులు
- ప్రచారంలో భాగంగా విద్వేషపూరిత ఆరోపణలు, విమర్శలు చేస్తూ ప్రసంగం

## 17 లోక్ సభ స్థానాలకు 547 నామినేషన్లు

- రేపు నామినేషన్ల ప్రక్రియ... 29వ తేదీ వరకు ఉపసంహరణకు గడువు
- మే 13న పోలింగ్, జూన్ 4న ఎన్నికల ఫలితాలు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక్ సభ స్థానాలకు 120కి పైగా నామినేషన్లు



## తెలంగాణలో మరో ఎన్నికల షెడ్యూల్ విడుదల

- ఖమ్మం-వరంగల్-నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఉప ఎన్నిక
- మే 2వ తేదీన ఈసీ నోటిఫికేషన్ విడుదల.
- మే 9వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ.
- మే13న నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ.






## పాట్నాలో భారీ అగ్ని ప్రమాదం

- ఆరుగురి సజీవ దహనం
- మరో 30 మందికి పైగా గాయాలు
- గ్యాస్ సిలిండర్ పేలుడు వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన పోలీసులు
- క్షతగాత్రులను చికిత్స కోసం స్థానిక ఆసుపత్రికి తరలించిన పోలీసులు
- బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్న సీఎం నితీశ్ కుమార్

# సంపాదకీయం

## ఆహార నాణ్యత నియంత్రణ మిథ్య!

దేశంలో ఆహార నాణ్యత నియంత్రణ వ్యవస్థల డొల్లతనం మరోసారి బయటపడింది. గల్లీల్లో కుటీర పరిశ్రమల్లా విస్తరించిన ఆహార కల్తీనే మనుషుల ప్రాణాలను కబళిస్తుంటే అంతకు మించి తాజాగా బ్రాండెడ్ ఆహారోత్పత్తులు కూడా గల్లీలకు ఏమాత్రం తీసిపోవని రుజువైంది. దీనితో విపణిలో దొరికే ఏ ఉత్పత్తి నాణ్యమైనదో, ఏ ఉత్పత్తి కల్తీదో తెలియని దయనీయ పరిస్థితి ఏర్పడింది. దేశంలో ఎంతో కాలంగా మసాలా దినుసులు, వంటల్లో వాడే వివిధ ఆహారోత్పత్తుల్లో క్యాన్సర్ కారక పురుగు మందుల అవశేషాలున్నాయని హాంకాంగ్, సింగపూర్ దేశాల ఆహార నాణ్యతా నియంత్రణ వ్యవస్థలు తేల్చడమే కాకుండా వాటి దిగుమతిని కూడా ఆ దేశాలు నిషేధించాయి. దీనితో కేంద్రం స్పందించి ఇలాంటి ఉత్పత్తులను తయారు చేస్తున్న ఎండిహెచ్, ఎవరెస్టు కంపెనీలపై నిఘాను విస్తృతం చేయాలని, అన్ని ఉత్పత్తులను ల్యాబ్‌లలో పరీక్షించి నిజానిజాలను నిర్ధారించాలని దేశ ఆహార భద్రతా ప్రమాణాల అధీకృత సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) ఆదేశాలు జారీ చేసింది. ఈ సంస్థ దేశవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే అన్ని బ్రాండెడ్ ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించి క్లియరెన్స్ ఇస్తుంది. అయితే హాంకాంగ్, సింగపూర్ నిషేధించిన ఎవరెస్ట్, ఎండిహెచ్ ఉత్పత్తులను ఎవరు అనుమతించారో తెలియదు. అనుమతించకుండా క్యాన్సర్ కారక పురుగు మందుల అవశేషాలున్న ఉత్పత్తులను మార్కెట్‌లోకి ఎలా ప్రవేశపెడుతున్నారో అంతకన్నా తెలియదు. హాంకాంగ్, సింగపూర్‌లు పరీక్షించి ఈ ఆహార ఉత్పత్తులు వినియోగిస్తే క్యాన్సర్ గ్యారెంటీ అని ప్రకటించడంతో మన దేశవాళి ఆహారోత్పత్తుల నాణ్యత ఎలా ఉందో మరోసారి బయటపడింది. ఇది ఒక రకంగా మన దేశ ప్రతిష్ఠను దిగజారుస్తున్నది. ఇంత కాలంగా ఈ ఉత్పత్తులను వినియోగిస్తున్న దేశీయ పౌరుల ఆరోగ్య పరిస్థితి తలచుకుంటే గుండె గుభేలుమనక తప్పదు. మసాలా దినుసులు, ఫిష్ మసాలా ఇంకా కూరల్లో, బియ్యంలో వినియోగించే అనేకానేక ఉత్పత్తులు మానవ వినియోగానికి అర్హమైనవి కాదని, వాటిని ఆ దేశాలు వెనక్కి పంపాయి. ఆహారోత్పత్తులే కాకుండా దేశంలో ఉత్పత్తి అయ్యే టాబ్లెట్లు, సిరప్‌లు కూడా కల్తీవని గతంలో ప్రపంచవ్యాప్తంగా గగ్గోలు చెలరేగిన విషయం అందరికీ తెలిసిందే. గతంలో గాంబియా, ఉజ్బెకిస్తాన్, కెమెరూన్ దేశాల్లో మెయిడెన్ ఫార్మా అనే కంపెనీ ఉత్పత్తి చేసిన దగ్గు మందు తాగి వందమంది చిన్న పిల్లలు మరణించారు. ఈ మందులో ప్రమాదకర రసాయనాలున్నాయని సాక్షాత్తు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధారించింది. అంతగా చిన్న పిల్లల ప్రాణాలను బలి తీసుకున్న ఈ ఫార్మా సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఇప్పటికీ తెలియదు. దేశీయ ఉత్పత్తుల నాణ్యతే ఇలా ఉంటే బహుళజాతి కంపెనీల పరిస్థితి కూడా అంతకు మించే ఉందని నెస్లే బేబీ ఫుడ్ నిరూపించింది. ఇది కూడా ఇటీవలే బయటపడింది. ఈ బహుళ జాతి సంస్థ భారత దేశానికి సరఫరా చేసే ఆహారంలో అనారోగ్యకర షుగర్‌ను చేర్చాయని దీని వల్ల చిన్న పిల్లలకు ఊబకాయం, పాలపండ్లు పుచ్చిపోవడం, హృదయ సంబంధ వ్యాధులు లాంటివి వస్తున్నాయని స్విట్జర్లాండ్‌కు చెందిన పబ్లిక్ ఐ అనే సంస్థ పరిశీలించి, పరిశోధించి ప్రకటించింది. ఇది నిజమేఅన్నట్లుగా ఈ మధ్య కాలంలో లాన్సెట్ ప్రచురించిన ఒక వ్యాసంలో భారతదేశంలో 9 నుంచి 12 నెలల మధ్య వయస్సున్న చిన్న పిల్లల్లో కోటీ 20 లక్షల మంది ఊబకాయంతో బాధపడుతున్నారని, ఇది అనేక అనారోగ్యాలకు దారి తీస్తుందని ఆ వ్యాసంలో పరిశోధన వివరాలు వెల్లడించాయి. అంటే దేశంలో నెస్లే వాడిన పిల్లలందరూ జబ్బున పడుతున్నట్లేనని స్విట్జర్లాండ్ కంపెనీ ప్రకటిస్తే తప్ప మనకు తెలియదు. దీనిపై కూడా కేంద్రం ఇప్పటివరకు నిషేధ నిర్ణయం లేదా వాటిని సమూలంగా పరీక్షించే నిర్ణయం తీసుకోకపోవడం విచారకరమైన విషయం. ఇటు దేశీయ కంపెనీలు, అటు బహుళజాతి కంపెనీలు ఆరోగ్యం కోసం, ఆకలి తీర్చడం కోసం చేసే ఉత్పత్తులు ప్రాణాంతకంగా మారుతున్నాయంటే మనమెలా బతుకుతున్నామో అర్థం చేసుకోవచ్చు. దేశంలో అన్ని ఆహార ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను నిర్ధారించేందుకు సంస్థలయితే పేరుకు ఉన్నాయి. కాని వాటి పని తీరు ఏమిటో ఎవరికీ తెలియని బ్రహ్మ పదార్థంలా తయారైంది. పాలన సాగిస్తున్న పాలకులు ఆహార, ఫార్మా కల్తీలపై ఉక్కు పాదం మోపి నిర్ణీత కాల వ్యవధి లోపు కఠిన శిక్షలు విధిస్తే తప్ప ప్రజలు బతికి బట్టకట్టలేని పరిస్థితులున్నాయి. కేంద్రం ఆహార నాణ్యతను నిర్ధారించే సంస్థలకు మరిన్ని అధునాతన ల్యాబ్‌లు, పరికరాలు, అవసరమైన సిబ్బంది ఇస్తే తప్ప దేశీయ ఆహార,

ఫార్మా ఉత్పత్తుల నాణ్యత మిథ్యగానే మిగిలిపోనున్నది.

# ఈ పోరాటం మహిళల భద్రత కోసం

బిజెపి చెప్తున్న మహిళా భద్రత ఒక జుమ్లా మాత్రమే. బిజెపి పాలనలో గత పదేళ్లలో దేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయంటున్నారు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణీ అలీ. దేశానికి పతకాలు తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీపై ఫిర్యాదులు చేసినా, నిరసన తెలుపుతున్నా ఇటు బిజెపి, అటు ప్రధాని మోడీ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడిన నిందితులకు అనుకూలంగా మాట్లాడుతున్నారు. దేశాన్ని రక్షించుకోవడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కీలకమైన ఈ ఎన్నికలలో... ప్రజలకు అండగా నిలుస్తున్న, పోరాడుతున్న వామపక్షాలను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా వుందంటున్న మాజీ ఎంపీ, 'ఐద్వా' పూర్వ జాతీయ అధ్యక్షురాలు సుభాషిణీ అలీ 'దేశాభిమాని' ప్రతినిధితో ముచ్చటించారు. ఆ వివరాలు మోడీ నేతృత్వంలోని బిజెపి పాలనలో మహిళలభద్రతపై మీరేం అనుకుంటున్నారు? బిజెపి చెప్తున్న మహిళా భద్రత అనేది అబద్ధం. గత పదేళ్లలో భారతదేశంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి. నిందితుల్లో చాలా మంది బిజెపి వారేనన్న విషయాన్ని గమనించాలి. మహిళలపై దాడులు చేసేవారికి, మహిళలను చిత్రహింసలకు గురిచేసే వారికి రక్షణ కల్పించడమే బిజెపి వైఖరి.

మణిపూర్‌లో మహిళలపై చోటుచేసుకున్న హింసను చూశాం. ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందక వారు నేటికీ శిబిరాల్లోనే తల దాచుకుంటున్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై మహిళా రెజ్లర్లు నిరసన తెలుపుతున్నప్పటికి బిజెపి, ప్రధాని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మోడీ నియోజకవర్గమైన వారణాసిలో బిజెపి మహానగర్ ఐటీ సెల్ కన్వీనర్, అతని గ్యాంగ్ కలిసి ఓ ఐఐటీ విద్యార్థినిపై వేధింపులకు పాల్పడ్డారు. కేసు పెట్టకుండా ఫిర్యాదును వెనక్కి తీసుకోవాల్సిందిగా వారు ఆమెను ఒత్తిడి చేశారు. ఎట్టకేలకు విద్యార్థుల నిరసనలతో నిందితులను అరెస్టు చేశారు. హత్రాస్‌లో 19 ఏళ్ల దళిత యువతిపై నలుగురు అగ్రవర్ణాల వారు అత్యాచారానికి తెగబడడమేగాక, ఆమెను హత్య చేశారు. అయితే ఆ యువతి అబద్ధం చెప్పిందంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి నిందితులకు అనుకూలంగా మాట్లాడారు. బిజెపి ప్రభుత్వంలో మహిళలకు న్యాయం జరుగుతుందన్న, రక్షణ లభిస్తుందన్న విశ్వాసం లేదు. వారు మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు జీవిత భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛ, వారసత్వ ఆస్తి హక్కును సైతం నిరాకరిస్తారు. మా పోరాటం మహిళల భద్రత కోసమే.

న్యాయం కోసం మహిళలు చేస్తున్న పోరాటంలో వామపక్షాల పాత్ర ఏమిటి? మహిళల సమస్యలపై నిలబడేందుకు, అవసరమైన సహాయం అందించడానికి వామపక్షాలు ఎప్పుడూ సిద్ధంగా వున్నాయి. గుజరాత్ మారణహోమ సమయంలో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్ బానో గురించి అందరికీ తెలిసిందే. ఈ దారుణం జరిగాక నిందితులను పట్టుకునేందుకు ఎనిమిదేళ్లు పట్టింది. ఘటన జరిగిన రెండో రోజున బృందా కరత్, మరియం ధావలే బిల్కిస్ బానోను కలిశారు. కేసు విచారణకు అన్ని విధాలా సహకరిస్తామని వారామెకు భరోసా ఇచ్చారు. అప్పటికి బిల్కిస్ బానోకు 21 ఏళ్ల. అయితే, నిందితులు 15 ఏళ్లుగా జైల్లో ఉన్నారని, వారు 'సంస్కారీ బ్రాహ్మణులు' అని పేర్కొంటూ గుజరాత్ ప్రభుత్వం వారిని నిర్దోషులుగా విడుదల చేసింది.

అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోట బురుజు నుంచి ప్రసంగిస్తూ బిజెపి పాలనలో మహిళలు సురక్షితంగా వున్నారని చెప్పుకున్నారు. కాగా, ఇది జరిగిన ఏడాదిన్నర తర్వాత నిందితులకు మళ్లీ జైలుశిక్ష విధించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

దేశంలో మైనారిటీలపై జరుగుతున్న హింసకు సంబంధించి.. మైనారిటీల పట్ల మోడీ, బిజెపి అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను మనం అర్థం చేసుకోవాలి. కేరళకు వచ్చి తమకు నచ్చిన ఆహారం తినొచ్చని చెబుతున్న బిజెపి నేతలు ఉత్తరాదిలో మాత్రం అందుకు అనుమతించరు. ఇంట్లో గొడ్డు మాంసం వుందన్న సాకుతో మైనారిటీలను కొట్టి చంపిన ఘటనలు ఎన్నో వున్నాయి. మతం వారికి ఓట్లు రాబట్టే సాధనం. అంతేగాక, వారు చెప్తున్న అందరికీ న్యాయం అనేది ఒక హామీ మాత్రమే. మోడీ ముఖ్యమంత్రిగా వున్న సమయంలో గుజరాత్‌లో అల్లర్లు జరిగాయి. ఆయన ప్రధానమంత్రిగా వున్న సమయంలో మణిపూర్‌లో మైనారిటీ మహిళలను నగంగా వీధుల్లో ఊరేగించిన సంగతి కూడా గుర్తుంచుకోవాలి. ప్రధాన మీడియా బిజెపి గుప్పెట్లో వున్నందున మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తుందనే ప్రచారం జాతీయ మీడియాలో జరుగుతోంది. కాని వాస్తవం అది కాదు. దేశంలో ఆకలి, నిరుద్యోగం, మహిళల అభద్రత, నియంతృత్వ భయం వంటి అంశాలపై చర్చిస్తున్నారు. అంతేగాక రాజ్యాంగ హక్కుల నిరాకరణ, రాజ్యాంగ సంస్థల విధ్వంసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు.

విపక్షాల ఐక్యత అసాధ్యమైన ఉత్తరప్రదేశ్‌లో కొంతమేర ఐక్యత కుదురుతుందన్నది విపక్షాల ఆశ. బీహార్ లోనూ విపక్షాల కూటమిపై ఆసక్తి పెరిగింది. తొలి దశలో ఎన్నికలు పూర్తయిన తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని కూటమి గతం కంటే బలపడింది. ఈసారి బిజెపికి సీట్లు తగ్గుతాయనడంలో సందేహం లేదు. బిజెపికి వామపక్షాలు ఎలా ప్రత్యామ్నాయం కాగలవు? బిజెపికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సిపిఎం ఎప్పుడూ ముందుంటుంది. ఉదాహరణకు, సిఎఎ ని అమలు చేయబోమని కేరళ ముఖ్యమంత్రి మొదట ప్రకటించారు. సిఎఎ కి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రైతుల పోరాటంలో కిసాన్ సభ చురుకైన పాత్ర పోషిస్తోంది. కార్మికుల సమస్యలపై సిఐటియు సమరశీలంగా పోరాడుతోంది. ఇది ప్రజలు గమనిస్తూనే వున్నారు. దేశాన్ని రక్షించుకోవడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఈ ఎన్నికలు కీలకమైనవి. ఈ సమయంలో%% ప్రజలకు అండగా నిలుస్తున్న వామపక్షాలను శాసనసభలకు, లోక్‌సభకు పంపించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# సామాన్యుని సేవలో మేధో సంపత్తి...!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు (స్మాల్ అండ్ మీడియమ్ సైజ్డ్ ఎంటర్‌ప్రైజెస్, యస్‌యంఈలు) లాభాల బాటలో సాగడానికి, సామాన్యులకు అందుబాటులో శాస్త్రసాంకేతిక విప్లవ ఫలాలను నిలవటానికి, దేశ ఆర్థిక రంగం పరిపుష్టం కావడానికి సృజనశీల భావనలతో పాటు వినూత్న ప్రతిపాదనలతో కూడిన మేధో సంపత్తి ఆలోచనలు దోహదపడతాయనేది వాస్తవం. సాంప్రదాయ ప్రక్రియలకు ప్రత్యామ్నాయంగా క్రియాశీల, సరళ, బహుళ ప్రయోజన ఉపకరణాలు మార్కెట్‌లో ప్రవేశ పెట్టడానికి వినూత్న మేధో సంపత్తి అవసరం అవుతుందనే విషయాలను చర్చించడానికి ప్రతి ఏటా 26 ఏప్రిల్ రోజున విశ్వవ్యాప్తంగా 'ప్రపంచ మేధో సంపత్తి దినం (వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ డే)' పాటిస్తారు. వినూత్న ఆవిష్కరణలు, సృజనశీల ప్రక్రియలను ప్రోత్సహించే క్రమంలో మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుంది.

ప్రపంచ మేధో సంపత్తి దినం-2024 నినాదం:

ప్రపంచ మేధో హక్కుల దినం-2024 నినాదంగా 'ఐపి, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు : వినూత్న ఆవిష్కరణలతో భవిష్యత్తు నిర్మాణం' అనే అంశాన్ని తీసుకోవడం జరిగింది. కొన్ని దేశాల్లో ఏప్రిల్ 26 నుంచి 30 వరకు 'ప్రపంచ మేధో సంపత్తి వారోత్సవాలు' జరుపుకునే ఆనవాయితీ ఉన్నది. ప్రతి వ్యాపారానికి ఓ స్పష్టమైన ఆలోచన ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు విస్తరించబడి ఉన్నాయి. ఓ ఆవిష్కర్త మెదడులో అంకురించిన వినూత్న సృజనశీల ఆలోచనలకు కార్యరూపం ఇవ్వడం ద్వారా వ్యాపార సంస్థ ఆవిర్భవిస్తుంది. ఈ ఆలోచన విలక్షణతను కలిగి ఉన్నట్లైతే సామాన్యుని దృష్టిని ఆకర్షించి వ్యాపారం సత్వరమే వృద్ధి చెందుతుంది. మేధలో జనించిన నవ్య ఆలోచనలు మార్కెట్ అవసరాలకు అనుకూలంగా ఉండాలి. మార్కెట్‌లో సఫలమైన ఆలోచనలకు కారణమైన ఆవిష్కర్తలను, సృష్టి కర్తలను కొనియాడడానికి 'ప్రపంచ మేధో సంపత్తి దినం' వేదిక ఉపయోగపడాలి. ఆకర్షనీయ, ఉపయోగకరమైన వస్తువులు/ఉపకరణాలు/ఉత్పత్తులు/కంపెనీలు/పరిశ్రమలను ప్రోత్సాహపూర్వకంగా అభినందించడం మన కర్తవ్యంగా భావించాలి. సమాజ సేవతో పాటు దేశ ఆర్థిక గమనానికి ఊతం ఇవ్వగల చిన్న, మధ్య తరహా వ్యాపారాల ప్రగతి మేధో సంపత్తి మీదనే ఆధారపడి ఉండడంతో మేధో సంపత్తి హక్కులకు అధిక ప్రాధాన్యత సంతరించుకున్నది.

మేధో సంపత్తి హక్కులు:

భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వశాఖ పరిధిలోకి మేధో సంపత్తి హక్కులు వస్తాయి. వాణిజ్య రంగంలో ప్రముఖంగా వాడబడే కళా ఖండాలు, చిహ్నాలు, పేర్లు, చిత్రాలు (ఇమేజెస్) లాంటివి మేధో సంపత్తులుగా వర్గీకరించబడినవి. మేధో సంపత్తికి కారణమైన ఆవిష్కర్తకు సరైన హక్కులు, గుర్తింపు ఉండేలా చట్టాలు చేయబడ్డాయి. మేధో సంపత్తి హక్కులు రెండు రకాలుగా ఉంటాయి. సాహిత్య, కళాత్మక క్రియలకు సంబంధించిన 'కాపీ రైట్స్' కనీసం 50 ఏండ్లు వరకు ఉంటాయి. పారిశ్రామిక రంగంలో వాడే ట్రేడ్‌మార్కులు, జియొగ్రాఫికల్ ఇండికేటర్స్, పెటెంట్లు, చిహ్నాలు, డిజైన్లు, ట్రేడ్ సీక్రెట్లు లాంటివి కూడా మేధో సంపత్తి హక్కులుగా గుర్తించబడినవి. ఆవిష్కర్తలు, సృజనశీలురకు చట్టం ద్వారా హక్కులు ఇవ్వబడ్డాయి. మేధో సంపత్తి రంగంతో ఆర్థిక పురోగతి, ఉద్యోగ కల్పన, పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వెసులుబాటు లాంటి ప్రయోజనాలతో పాటుగా సామాన్యుని జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఆవిష్కర్తకు పరిమిత కాల వ్యవధితో కూడిన మేధో సంపత్తి హక్కులు లభించటం వల్ల ఆవిష్కర్తలకు ప్రోత్సాహం/గుర్తింపు కలుగుతుంది.

ప్రపంచ ఆవిష్కరణ సూచికలో భారతం:

జాతీయ మేధో హక్కుల విధానం-2016 ప్రకారం 'క్రియేటివ్ ఇండియా బీ ఇన్నోవేటివ్ ఇండియా' నినాదంతో ముందు సాగడం జరుగుతున్నది. మేధో సంపత్తి హక్కుల పరిరక్షణకు 'డిపార్టుమెంటు ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్' నాయకత్వంలో 'సెల్ ఫర్ ఐపిఆర్ ప్రమోషన్ అండ్ మేనేజ్‌మెంట్' విభాగం విశేష కృషి చేస్తున్నది. ప్రపంచ ఆవిష్కరణ సూచిక (గ్లోబల్ ఇన్నోవేటివ్ ఇండెక్స్)-2023 నివేదిక ప్రకారం 166 దేశాల జాబితాలో భారత ర్యాంకు 46 ఇవ్వబడింది. ఇండియాలో ఐసిటి, సర్వీస్ ఎగుమతులు, వినూత్న వస్తు ఎగుమతులు, విశ్వవిద్యాలయ నాణ్యతలు లాంటివి ఇన్నొవేషన్ వృద్ధికి దోహదపడుతున్నాయి. గ్లోబల్ ఇన్నోవేటివ్ ఇండెక్స్ జాబితా తొలి ర్యాంకులో యుయస్ఏ, స్వీడెన్, సింగపూర్, స్విజర్లాండ్ ఉండగా తరువాత స్థానాల్లో నెథర్లాండ్, కొరియా, జర్మనీ, ఫిన్‌లాండ్, చైనా, జర్మనీ, బెల్జియమ్ లు ఉన్నాయి.

ప్రపంచ ఆవిష్కరణ సూచిక జాబితాలో 46వ ర్యాంకు పొందిన భారత్‌లో నాణ్యమైన విద్యాసంస్థలు, ఉన్నత విద్య ప్రమాణాలు, మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, ఆవిష్కర్తల ప్రోత్సాహం, పరిశోధనలకు నిధులు లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇన్నొవేషన్ రంగంలో మన దేశ ర్యాంకు మెరుగు పడుతుందనటంలో సందేహం లేదు. ఆధునికతకు, సరళ జీవన విధానానికి పునాది వినూత్న సృజనశీల ఆవిష్కరణ అని నమ్ముదాం. ఆవిష్కర్తలను అక్కున చేర్చుకుందాం.


## మేడే స్ఫూర్తితో వర్గ ఉద్యమాలు నిర్మిద్దాం!

పతి సంవత్సరం మే 1ని మేడేగా ప్రపంచ వ్యాప్తంగా తమ హక్కుల సాధన కోసం పోరాడుతామని కార్మికులు ప్రదర్శనలు, సభలు జరుపుతూ ఐక్యతను చాటుతారు. పాలకులు, పెట్టుబడిదారుల కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తామని శపథం చేస్తారు. 19వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రారంభమైన పారిశ్రామిక విధానం వలన కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయి. వారికి నిర్ణీత పని గంటలు పని లేకపోవటం, ఎటువంటి హక్కులూ లేక పోవటం, రోజులో 14 నుండి 15 గంటల నిర్బంధ పనివేళలు అమలు జరగటం కార్మికుల దుర్భర పరిస్థితికి అద్దం పట్టింది. పనికి వెళ్లినవాళ్లు ఎప్పుడు ఇంటికి తిరిగి వస్తారో తెలియదు. ఇలాంటి పరిస్థితి వేలాది మంది కార్మికులను పొట్టన పెట్టుకుంది. ఇందుకు పారిశ్రామికవేత్తల ధనదాహమే కారణం. దుర్భర పరిస్థితుల నుంచి బయటపడాలనే ఆలోచన కార్మికుల్లో ప్రారంభమైంది. ఆ ఆలోచన లో భాగమే 1884 అక్టోబర్ 7న అమెరికాలోని చికాగో నగరంలో నిర్వహించిన కార్మిక సదస్సు సంఘటిత వాణిజ్య వ్యాపార సంస్థల కార్మిక సంఘాలు ఇందుకు నడుం బిగించాయి. పీడనకు వ్యతిరేకంగా, ఎనిమిది గంటల పని కోసం ఉద్యమించాలని అవగాహన సదస్సులో ఏర్పడింది. ఇందుకు కార్మిక సంఘాలు సన్నాహాలు ప్రారంభించాయి. సమ్మెకు సిద్ధమైనాయి. 1886 మే1 ఉదయం 10 గం. అమెరికా అంతటా సమ్మెసైరన్ మోగింది. 13 వేల పారిశ్రామిక సంస్థలు మూతపడ్డాయి. 3 లక్షల మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె ప్రారంభమైన 24 గం. తర్వాత కార్మికుల సంఖ్య 4 లక్షలకు చేరింది. చికాగో నగరంలో 40 వేల మంది కార్మికులు తమ కుటుంబాలతో ప్రదర్శనలో పాల్గొన్నారు. అనేక దేశాల్లో ఎర్ర జండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వాలు బెంబేలుపడ్డాయి. పారిశ్రామికవేత్తల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. పెట్టుబడిదారుల కనుసైగలతో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు కార్మికులు నేలకొరిగారు. కాల్పులకు వ్యతిరేకిస్తూ 1886 మే 4న 'హే' మార్కెట్ కార్మికులతో నిండిపోయింది. ఖబడ్దార్ మమ్ములను కాల్చి చంపుతారా అంటూ కార్మికుల ఆగ్రహావేశాల మధ్య సభ ప్రారంభమైంది. సభపై పోలీసులు దాడి చేయటంతో కార్మికులు తిరగబడ్డారు. చాలా మంది తలలు పగిలాయి, చేతులు, కాళ్లు తెగిపడ్డాయి. మార్కెట్ ప్రాంతం కార్మికుల రక్తంతో తడిచిపోయింది. ఏడుగురు పోలీసులు, ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. కార్మిక నాయకులపై కేసులు బనాయించి 7 గురికి మరణశిక్ష, 8 మందికి 15 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. చికాగో కార్మికుల పై పోలీసుల హింసాకాండను ఖండిస్తూ అనేక దేశాల్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. కార్మికుల అమరత్వం 8 గంటల చట్టానికి నాంది పలికింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలస పాలనలో భారత కార్మికులు కూడా దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. రోజుకి 12 నుండి 25 గం. పని చేశారు. ఎటువంటి హక్కులు లేవు. పరిస్థితులను మెరుగుపర్చుకునే ఆలోచనకు వచ్చారు. చికాగో కార్మికుల పోరాటానికి ముందే భారత కార్మికులు 8 గం. పని దినం డిమాండ్ చేశారు. భారతీయ రైల్వే కార్మికులు 1862లో 8 గం. పని డిమాండ్ చేస్తూ మొట్టమొదటి సమ్మె చేశారు. సమ్మెపై వలస పాలకులు తీవ్ర నిర్బంధం ప్రయోగించారు. కొందరు కార్మికులు ప్రాణాలు కూడా కోల్పోయారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో 1882-90 మధ్య 25 సమ్మెలు జరిగాయి. బెంగాల్ జూట్ మిల్లుల్లో జరిగిన సమ్మెలు చాలా ముఖ్యమైనవి. 1905లో భారత ప్రభుత్వ ముద్రణాలయ కార్మికులు నెల రోజులు సమ్మె చేశారు. చారిత్రక విజయం సాధించారు. నవంబర్ 18, 1907లో బెంగాల్ లోని అసన్సోల్‌లో తమ డిమాండ్ల సాధన కోసం రైల్వే కార్మికులు సమ్మె చేశారు. ఈ సమ్మె దేశవ్యాప్తంగా విస్తరించింది. బాలగంగాధర్ తిలక్‌పై విచారణను వ్యతిరేకిస్తూ 1908 లో బొంబాయిలోని కాటన్, గ్రీవ్స్ మిల్లు కార్మికులు పని నిలిపి వేశారు. భారతదేశ శ్రామికవర్గం చేసిన మొట్టమొదటి రాజకీయ సమ్మె ఇది. అన్ని బట్టల మిల్లులు, రైల్వేవర్క్‌షాప్‌ల కార్మికులు 1920 సమ్మె చేశారు. బ్రిటిష్ వలస పాలకులు సైన్యాన్ని ప్రయోగించి అణచివేతకు పూనుకోగా 16 మంది కార్మికులు చనిపోయారు, 50మంది గాయపడ్డారు. నెహ్రూ దగ్గర నుంచి మోడీ వరకు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు జరుపుతూనే ఉన్నారు. సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడుతూనే ఉన్నారు. రాజీవ్ గాంధీతో ప్రారంభమై నూతన ఆర్థిక విధాలు మన్మోహన్ సింగ్ పాలనలో తీవ్రమై ప్రపంచ వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయడంతో పరిపూర్ణమైంది. ఎటువంటి మినహాయింపు లేకుండా మోడీ ప్రభుత్వం నూటికి నూరు శాతం పెట్టుబడిదారీ విధానాలను అమలు జరుపుతున్నది. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లోకి విదేశీ పెట్టుబడులు చొరబడ్డాయి. పి.వి నరసంహరావు, మన్మోహన్ సింగ్ పాలనలో ప్రారంభమైన పెట్టుబడుల ఉపసంహరణ మోడీ పాలనలో పరాకాష్ఠకు చేరి మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను అమ్మకానికి పెట్టారు. 49 పరిశ్రమలను కారుచవకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టారు. బడా వ్యాపార వేత్తలు బ్యాంకుల్లో తీసుకున్న అప్పులను మొండి బకాయిల పేరుతో రద్దు చేశాడు. బిజెపి పార్టీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలు కలిగి ఉంది.

## తెలుగువారు గర్వించదగ్గ వాగ్గేయకారుడు శ్యామశాస్త్రి

సంగీత త్రిమూర్తులలో మూడవ వాడైన శ్యామశాస్త్రి (ఏప్రిల్ 26, 1763 - ఫిబ్రవరి 6, 1827) ప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసులు. దాక్షిణాత్య కర్ణాటక సంగీత రత్న త్రయంలో వయసురీత్యా పెద్దవారు శ్యామశాస్త్రి (క్రీ. శ. 1763 -1827). శ్యామ శాస్త్రి కన్నా త్యాగరాజు కొద్దిగా చిన్నవారు (క్రీ.శ.1767-1847). వీరు ఇరువురి కన్నా చిన్నవారు ముత్తుస్వామి దీక్షితులు (క్రీ. శ. 1776-1835). శ్యామశాస్త్రి తండ్రి విశ్వనాథ శాస్త్రి. ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని గిద్దలూరుకు సమీపంలోగల కంభం ప్రాంతీయులు. మహమ్మదీయుల దండయాత్రలకు బెదిరి వారి కుటుంబీకులు 17వ శతాబ్దంలో తమిళనాడుకు వలస వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. శ్యామశాస్త్రి అసలు పేరు వేంకట సుబ్రహ్మణ్యము. అయితే, చిన్నతనంలో ముద్దుపేరుగా శ్యామకృష్ణ గా పిలుస్తూ, ఆ పేరే చివరకు వ్యవహారికంలో సార్థకమైందని ఆయన శిష్యులు పేర్కొంటారు. పుత్రుడు కలుగునని" చెప్పినట్లే ఇతనితల్లి గర్భవతిఅయి క్రీ.శ1763లో చిత్రభాను సంవత్సరంలో మేష రవి కృత్తికా నక్షత్రమునందు శ్రీనగరమను తిరువారూరిలో శ్యామశాస్త్రిలు జన్మించినట్లు పేర్కొంటారు.

తండ్రి విశ్వనాథ శాస్త్రి సంస్కృత, తెలుగు భాషలలొ పండితుడు కావడంతో- శ్యామశాస్త్రి చిన్నతనంలో తండ్రి దగ్గరే సంస్కృతాంధ్ర భాషలు అభ్యసించాడు. సంగీతంలో తన మేనమామ దగ్గర స్వరపరిచయం కల్గినా, ఆ పిదప తంజావూరులో 'సంగీత స్వామి' అనబడే ప్రముఖ తెలుగు సంగీత విద్వాంసుని దగ్గర, తంజావూరులోని రాజాస్థానంలో సంగీత విద్వాంసుడైన శ్రీ పచ్చిమిరియము ఆది అప్పయ్య సహకారంతో సంగీత శాస్త్రాలలో మర్మములు ఎన్నో అధ్యయనం చేశాడు. శ్యామశాస్త్రి రచించిన అనేక కీర్తనలు ఉల్లాసం కలిగించేవి, చక్కని లయ, తాళ ప్రదర్శనలకు అనుగుణంగా ఉండేవి. నాదోపాసన ద్వారా ఆత్మానందం సాధించ వచ్చని ఆయన అభిప్రాయ పడేవారు. శ్యామశాస్త్రి తెలుగు, తమిళ, సంస్కృత భాషలలొ అనేక కృతులు, కీర్తనలు రచించినా అధికభాగం తెలుగులోనే వ్రాశారు. అయితే, త్యాగరాజు తన



కీర్తనలో భావ రాగలకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా, శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన 'తాళ' రచన చేసినట్లు సంగీతాభిమానులు అంటారు. శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన రచనతోపాటు, ఆయనకు శిష్యులు అధిక సంఖ్యలో లేకపోవడం వల్ల కూడా, ఈయన కీర్తనలు అధిక ప్రాచుర్యం పొందలేదని వారు భావిస్తారు. శ్యామశాస్త్రి రచించిన "ప్రోవవమ్మ" , "మాంజిరాగం" అలాగే 'కల్లడ '(కలగడ ), 'చింతామణి ' రాగాలు, "హిమాద్రిసుతీ " అనే కీర్తన, ఒకే స్వరంతో సంస్కృతం,తెలుగు భాషలలో వేరు వేరుగా రాసిన ఆయన కీర్తనలు సంగీత కళాకారు లందరికి సుపరిచతమే.. త్యాగరాజాదులచే కొనియాడ బడిన ఆయన లయజ్ఞానము శ్లాఘనీయమైనది. ఆనంద భైరవి రాగమన్న ఆయనకు చాల యిష్టమని చెప్తారు. ఆయన మదురైకు వెళ్లినపుడు మీనాక్షి దేవిని స్తుతించుచూ తొమ్మిది కృతులు ("నవరత్నమాలిక") గానం చేశాడు. శ్యామశాస్త్రి ప్రసిద్ధి చెందిన ఆనంద భైరవీ, ధన్యాసి, కల్గడ, కళ్యాణి, కాంభోజి, కాపి, చింతామణి వంటి రాగాల్లో కృతులు స్వర పరిచాడు. సంగీత పాఠాల్లో సరళీ స్వరాలు, జంట స్వరాలు, గీతాలు, స్వరజతులు, వర్ణాలు, కృతులు అనేవి ఒక పద్ధతిలో నేర్పుతారు. వీటిలో స్వరజతి రూపకర్త శ్యామశాస్త్రి. తోడి రాగంలో "రావే హిమగిరి కుమారి", భైరవి రాగంలో 'కామాక్షీ అనుదినము'వంటివి కొన్ని ప్రసిద్ధి జెందిన స్వరజతులు. ఈ స్వరజతులే కాకుండా విలోమ చాపు తాళాన్ని కూడా శ్యామశాస్త్రి బహుళ ప్రాచుర్యం లోకి తెచ్చాడు. సాధారణంగా చాపు తాళం గతి 3 ం 4 పద్ధతిలో ఉంటుంది. ఇలా కాకుండా 4 ం 3 రీతిలో తాళ గతిని మార్చి కొన్ని కీర్తనలు స్వర పరిచాడు. పూర్వి కళ్యాణి రాగంలో 'నిన్ను వినగ మరి', ఫరజ్ రాగంలో 'త్రిలోకమాత నన్ను' అనేవి ఈ విలోమ చాపు తాళంలో ప్రసిద్ధి చెందిన కీర్తనలు. తంజావూరు జిల్లాలో తిరువాయూరులో ఉన్న కామాక్షి దేవాలయ అర్చకత్వం చేసుకుంటూ, తన గాన కళా పాండిత్యంలో కామాక్షి అమ్మవారి సేవలో, ఆమె సన్నిధానంలోనే 'శ్యామకృష్ణ' అనే ముద్రతో అనేక కీర్తనలు, కృతులు రచించాడయన. శ్యామశాస్త్రి ఇంటి ఇలవేల్పుగా కామాక్షిదేవిని కీర్తిస్తూ, తమ ఇంటి 'ఆడపడుచుగా' అమ్మవారిని భావిస్తూ %-% అపూర్వం, అనన్య సామాన్య కృతులెన్నింటినో శ్యామశాస్త్రి రచించాడని ఆయన శిష్యులు, సంగీత కళారాధకులు పేర్కొంటారు. అందువల్లనే, శ్యామశాస్త్రి తన కీర్తనలలో కొన్నింటిని "శ్యామకృష్ణ - సహోదరి" అని పేర్కొన్నట్లు వారు చెపుతారు. శ్యామశాస్త్రి కుమారుడు సుబ్బరాయశాస్త్రి కూడా ప్రముఖ వాగ్గేయకారిడిగా ప్రసిద్ధి చెందాడు. శ్రీ అలసూరు కృష్ణయ్య , శ్రీ తలగంబాడి పంచనాదయ్య తదితరులు శ్యామశాస్త్రి శిష్యులలో ప్రముఖులు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డీ



రాయపర్తి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంతో పటు మైలారం, రాగన్నగూడెం ,గ్రామాల్లో గల ఐకెపి సెంటర్లను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మితికంగా పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని సందర్శించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం మద్దతు ధరలకు విక్రయించాలని, వాన కాలంతో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ కొనుగోలు సెంటర్లల్లో విక్రయించే రైతుల సంఖ్య అధికమైందన్నారు, రైతులెవ్వరు దళారులను ఆశ్రయించి తక్కువ ధరలకు అమ్ముకోవద్దని సూచించారు. గత ప్రభుత్వం హయాంలో రైతుల ధాన్యం రోజుల తరబడి కొనుగోలు కాకుండా కేంద్రాలలో నిల్వ ఉండేదని ,రైతులు ప్రభుత్వానికి కొనుగోలు చేయడానికి విముఖత చూపేవారని.... కానీ ఇప్పుడు ఇప్పుడు ఆ పరిస్థితి నియోజకవర్గంలో ,రాష్ట్రంలో లేదన్నారు. పంద్రాగస్టు వరకు రైతుల రుణమాఫీ చేసి తీరుతా%శీ% అని జన జాతర సభలో సిఎంరేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రైతులకు ఎలాంటి సమస్యలున నా దృష్టికి తీసుకువాలని కోరారు. గత కొన్ని రోజుల నుండి ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి తగిన వడదెబ్బ కు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఈదులకంటి రవీందర్ రెడ్డి, ఉల్లెంగల నరసయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మల్యాల నరసింహమూర్తి, సీసీ లు , మహిళా సంఘ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



అలంపూర్ ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) అలంపూర్‌లోని జోగులాంబ అమ్మవారిని గురువారం ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే మంత్రి జూపల్లి షా అలీ పహిల్వాన్ దర్గాను సందర్శించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడ ముస్లిం మతపెద్దలు, స్థానికులతో ముచ్చటించారు. మంత్రి వెంట నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి , ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఉపాధి హామీ చట్టం పనులకు 200 రోజులు కల్పించాలి, రోజువారి కూలీ రేటు రూ. 600 లకి పెంచాలని డిమాండ్.

**– ఏ ఐ పి కె ఎం ఎస్ రాష్ట్ర నాయకులు కె అర్జునరావు డిమాండ్**



వైరా ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి):అఖిలభారత ప్రగతిశీల కిసాన్ మజ్దూర్ సంఘం (ఏఐపికెఎం ఎస్ )మండల కమిటీ ఆధ్వర్యంలోగొల్లపూడిలో వనిప్రదేశంలో పరిశీంచారు. కూలీలనుద్దేశించి రాష్ట్ర నాయకులు కె అర్జునరావు మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టం పనులు 200రోజులుగ్రామాల్లో కల్పించాలనీ,రోజు కూలి రూ 600లు ఇవ్వాలనీ , మీటర్ల కొలతను పెట్టడం వల్ల కార్మికులకు తక్కువ వేతనం వచ్చి నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కూలీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వేసవికాలంలో మెడికల్ కిట్టు, టెంటు, వాటర్, పనిముట్లు కార్మికులకు సప్లై చేయాలన్న డిమాండ్ చేశారు. సంఘ%శీ% వైరామండల నాయకులు సుబ్బారావు, బండారు భద్రయ్య, రాయల మహేష్, సువార్త తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి

సికింద్రాబాద్,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం పార్టీ ఇన్ ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజ్ గిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉప్పల్ లో పాదయాత్ర చేపట్టారు.

## దానం నామినేషన్ కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

జూబ్లీహిల్స్, ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): దానం నాగేందర్ నామినేషన్ సందర్భంగా జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ నేత దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో కాచిగూడ డివిజన్ నుంచి 10 బస్సులు, 15 కార్లు, 50 బైక్ల మీద పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు. పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆశ్లేశ్, మహేందర్ యాదవ్, బాలరాజ్, దిలీప్, రోహన్ దీపిక, లక్ష్మి పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం చేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి





ఊరుకొండ ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): డీకే అరుణ భారీ మెజార్టీతో గెలవాలని ఇంటింటి ప్రచారంఈరోజు ఉదయం మచ్చర్లపల్లి, ఇంటింటి ప్రచారంలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పదియేండ్ల పాలనలో ప్రజలకు చేరువయ్యే అభివృద్ధి పథకాలు జాతీయ ఉపాధి హామీ పథకం కింద పేద ప్రజలకు 330 రూపాయలు దినసరి కూలి పెంచిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వం అదే విధంగా కరోనా టైం లో ఉచిత వ్యాక్సినేషన్, దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ బియ్యం, నిరుపేదలకు మరుగుదొడ్లు, ఉజ్వల యోజన లో భాగంగా మహిళలకు ఉచిత సిలిండర్లు, ఈ దేశ హిందూ బంధువులందరి చిరకాల కోరిక 500 సంవత్సరాల కల భవ్యమైన దివ్యమైన అయోధ్య రామ మందిరం నిర్మాణం, చిరు వ్యాపారస్తులకు ముద్ర లోన్స్, జన్ దన్ యోజన కింద నిరుపేదలకు ఉచిత ఖాతాలు, గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ స్కీం కింద సిసి రోడ్ల నిర్మాణాలు,

గ్రామపంచాయతీ బిల్డింగులు డంపింగ్ యార్డ్స్, గ్రామపంచాయతీ ట్రాక్టర్స్, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, ట్రీ గార్డ్స్, ఇలా అనేక స్కీములు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ప్రజలకు ఈ 10 ఏళ్లలో ఇవ్వడం జరిగింది ఇంకా రావు కాలంలో ఈ దేశానికి ముందుకు తీసుకుపోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు మళ్ళీ మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం రావాలని ప్రజలకు వివరించడం జరిగింది.

# అభివృద్ధి ప్రదాత నామకే మా ఓటు : వాకర్స్ అభి మానం



ఖమ్మం ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి): బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం ఉదయం ఖమ్మం లోని పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ నుంచి మంచి స్పందన లభించింది. గ్రౌండ్ లో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, మంచినీటి పైపు లైన్, పంపు ఏర్పాటు తో పాటు షటిల్ కోర్టు లో వసతులు కల్పించి న నాయకుడు నామ అని వాకర్స్ తెలిపారు. గ్రౌండ్ ను అభివృద్ధి చేసిన నామకు వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు , కార్పొరేటర్ ఆయిన బుడిగం శ్రీనివాస్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. నామ ఇచ్చిన లక్షలాది రూపాయల నిధులతోనే గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్, వాటర్ పైపు లైన్,పంపు, షటిల్ కోర్టు తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. తప్పని సరిగా ఈ సారి కూడా నామకే ఓటు వేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రదాతకే తమ ఓటు అని చెప్పారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరిని నామ కలిసి ఈ ఎన్నికల్లో తనకే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మంచి మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా బీఆర్ ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఎన్నో సమస్యలపై గొంతు విప్పి, పోరాడానని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన గెలుపునకు కృషి చేసి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో రూ 8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుడిగం శ్రీను, కార్యదర్శి వెంకట్, 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పార్థసారధి, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మన్యం వెంకట రమణ, భాస్కర రావు, ఉయ్యూరు కోటయ్య, జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిఓ తల్లాడ ఎంపీటీసీ చల్ల తిరుమల దేవి

**బడుగు బలహీన వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు ..**
**బిజెపి నరేంద్ర మోడీ పాలనలోనే అభివృద్ధి సాధ్యం.**
**తాండ్ర వినోద రావును అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం..**
**కడుపేదలకు కన్నతల్లి లాలన.... కమలం పాలన...**



సత్తుపల్లి ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి):ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నాయకత్వంలో, పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. తల్లాడ మండల స్వతంత్ర ఎంపీటీసీ చల్లా తిరుమలదేవి నాగులు దంపతులు, మరియు వారి అనుచరులు భారతీయ జనతా పార్టీ లో చేరారు. వినోద్ రావు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో గురువారం ఈ చేరికలు జరిగాయి. బీజేపీలో చేరిన వారిలో చల్లా నవీన్, చల్లా రాము, చల్లా వెంకట్, చల్లా రాము కుమార్, కిరణ్, ప్రవీణ్, మరియు ఇతర నాయకులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తిరుమలదేవి మాట్లాడుతూ–దేశంలో నరేంద్ర మోడీ , ఖమ్మం లో వినోద్ రావు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని భావించి బీజేపీలో చేరామని చెప్పారు. మోడీ ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా, పేద బడుగు బలహీనవర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరిన వారికి వినోద్ రావు, గల్లా సత్యనారాయణ కాషాయ కండువా కప్పి స్వగతం పలికారు. బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ ల నిజ స్వరూపం ప్రజలకు తెలిసిందని, దేశ అభివృద్ధి మోడీ తోనే సాధ్యమని అన్నారు. దేశ సంక్షేమం, అభివృద్ధి ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ బీజేపీ లో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న పాలకులు.

**మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి.**
**మే డే ను జయప్రదం చేయండి.**
**బి ర్ టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు.**



నర్సంపేట ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): ఎన్నో కార్మిక వర్గ త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులతో మిలాకత్ అయి వారికి అనుకూలంగా చట్టాలను పార్లమెంటులో రూపొందించిందని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం కలిసి పోరాటం చేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. మే 1న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజుకు 8 గంటల పని విధానం అమలు చేయాలని, కనీస వేతన చట్టం ఉండాలని కార్మిక హక్కుల కోసం పోరాటం చేయడానికి సమ్మె చేసుకునే హక్కు ఉండాలని పోరాటాలు చేసి చట్టాలను సాధించుకుంటే కేంద్రంలోని ప్రభుత్వం వాటికి తిలోదకాలు ఇస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా చట్టాలను మార్పు చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు తెలంగాణలో కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తారీకున జీతాలు వస్తాయని చెప్పిన ప్రభుత్వం రెండు మూడు నెలలకు ఒకసారి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లకు వేతనాలు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు గాండ్ల రాములు, బిక్షపతి, అనిల్, చంద్రమౌళి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించు కోవాలి : ఎన్నికల అధికారి



గద్వాల ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) మే నెల 13న సార్వత్రిక (లోక్ సభ) ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో పురుషులు 1,25,639 మంది, మహిళలు 1,30,978 మంది, ఇతరులు 11 మొత్తం 2,56,628 మంది ఓటర్లు ఉన్నట్లు, అలాగే అలంపూర్ నియోజకవర్గంలో పురుషులు 1,17,997 మంది, మహిళలు 1,21,074 మంది, ఇతరులు 08 మొత్తం 2,39,079 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈనెల 26 నుంచి 30 వరకు (5) రోజులపాటు ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు ఓటర్లకు స్లిప్పులు అందజేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## బండి సంజయ్ నామినేషన్ హాజరైన గుజరాత్ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




కరీంనగర్,ఏప్రిల్25(వుదయం ప్రతినిధి):కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ బాయ్ పటేల్, కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, మహిళా నాయకురాలు గంద్ర నళిని, కిరణ్ హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి బండి సంజయ్ కుమార్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు.

## ప్రతి ఇల్లు ప్రతి వాడా ప్రతి గ్రామం శుభ్రంగా ఉండాలి.


**ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం.**
**మండల వైద్య అధికారిని జ్యోతి.**



ఖానాపురం ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): ప్రతి ఇల్లు ప్రతివాడ ప్రతి గ్రామం శుభ్రంగా ఉంటే ఎలాంటి దోమలు దరిదాపుకు రావని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాల మేరకు పీహెచ్సీ పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించినట్లు వైద్య అధికారిని తెలుపుతూ, మలేరియా వ్యాధి సోకినవారికి జ్వరం చలి వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం తలనొప్పి ఒకరోజు తప్పించి మరొక రోజు రావడంతోపాటు చెమటలు జ్వరం వచ్చి తగ్గిపోవడం మరలా రావడం ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సంబంధిత ఆశా వర్కర్లుగాని ఏఎన్ఎంలుగాని వైద్య సిబ్బందిని సంప్రదించి మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందుకోవాలని ప్రజలకు వైద్య అధికారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రాకేష్, సతీష్, హెల్త్ సూపర్వైజర్లు రామలింగయ్య, దేవిక, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి, స్టాఫ్ నర్స్ మంగమ్మ, ఏఎన్ఎంలు విజయరాణి, పార్వతి, జ్యోతి, ఆశావర్కర్లు సులోచన, వెంకటమ్మ, పార్వతి, కావేరి సిబ్బంది తదితరులు పాల్గొన్నవారు.

## బిజెపి పార్టీ ఇంటింట ప్రచారం.

**బిజెపి మండల అధ్యక్షుడు రాజు.**



ఖానాపురం ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్ గెలిపె లక్ష్యంగా మండలంలోని మంగళవారిపేట, బంధం రావుపేట గ్రామాలలోని ఇంటింట బిజెపి ప్రచారం నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ తెలిపారు. బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు బిజెపి అభ్యర్థికే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింట వివరిస్తూ భారతీయ జనతా పార్టీ గత పది సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రజలకు గ్రామాలకు చేసిన పనులను ప్రతి ఇంటి వారికి వివరిస్తూ జోరుగా ప్రచారం నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని బిజెపి పార్టీ అభ్యర్థికే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఇంటివారికి తెలుపుతూ ప్రధానమంత్రి గత పది సంవత్సరాలలో ప్రజలకు చేసిన మంచి పనులను కడ పత్రాల రూపంలో ముద్రించి ప్రతి ఇంటి వారికి బిజెపి నాయకులు చదివి వినిపించి అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, బూత్ అధ్యక్షులు నర్లపూరం పాపయ్య, కిరణ్, కళ్యాణి, శ్యామ్, నాయకులు ఓరుగంటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

## క్షేత్రస్థాయిలో ఓటు హక్కు నమోదు, వినియోగంపై విస్తృత ప్రచారం





మహబూబాబాద్ జిల్లా ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): గురువారం నాడు, మహబూబాబాద్ పట్టణం లోని రామచంద్రపురం, 14,13, వార్డు లలో స్వీప్ ఆక్టివిటీస్, ద్వారా ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత ఇంటింటి ప్రచారం నిర్వహించారు,
లిజిల్లా ఎన్నికల అధికారి రిటర్నింగ్ అధికారి, అద్వైత్ కుమార్ సింగ్,లి గారి ఆదేశాల మేరకు పట్టణం, జిల్లాలోనీ పంచాయతీల్లో, వార్డుల్లో ప్రతి ఇంటికి ఇంటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తు అవగాహన, ప్రతిజ్ఞ చేపించడం జరుగుతుంది అని, స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న గురువారం నాడు తెలిపారు,గురువారం నాడు మహబూబాబాద్ పట్టణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కళావతి భాయ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఓటర్లతో ప్రతిజ్ఞ చేపించారు,స్వయం సహాయక బృందాలు, మెప్మా, ఆశా వర్కర్లు, ఎన్ఎంలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కాలేజీలు, రైల్వే స్టేషన్స్, ప్రధాన కూడళ్లలో తెలంగాణ సాంస్కృతిక సారధులు, పాటల ద్వారా, ప్రచార రథాలు, కరపత్రాలు, ఆడియోల ద్వారా , ర్యాలీలు, సభలు, సమావేశాలు, రంగోలీ, ల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో 100% ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు స్విప్ నోడల్ అధికారి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథులు మెర్గు రవీందర్ గౌడ్, బండ వెంకన్న, బిఎల్ఓ లు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# బిజెపి పాలనలోనే ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రం.

**కాంగ్రెస్ దొంగ హామీలను, నయవంచన మాటలను నమ్మవద్దు.**
**- ప్రజల ఓట్లతో కాంగ్రెస్ కు బుద్ధి రావాలి.. భాజపా సుపరిపాలనకు శ్రీకారం చుట్టండి.**
**-కాంగ్రెస్ వారసత్వ రాజకీయానికి స్వస్తి పలకండి.**
**ప్రజాసేవకు పునఃరంకితమైన నేతకు ఆశీస్సులు అందించండి.**
**ఖమ్మం గుమ్మంలో కమలంపై ఓటు వేసి బిజెపిని అఖండ మెజారిటీతో గెలిపించాలి.**
**ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**



ఖమ్మం ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి):::బీజేపీ అధికారంలోకి వచ్చాకే దేశమంతా ప్రజలు హాయిగా జీవిస్తున్నారని ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద రావు తెలిపారు. మంగళవారం ఏన్కూరులో ప్రచారం సందర్భంగా నిర్వహించిన రోడ్డు షోలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ లబ్ధి జరిగిందని చెప్పారు. మరోమారు బీజేపీని గెలిపిస్తే యువతకు ఉపాధి, సామాన్యులకు విద్య, వైద్యం ఆరోగ్యం సంక్షేమం అభివృద్ధి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అవినీతి కాంగ్రెస్ ను అంతమొందించాలని,
అభివృద్ధే తన పంతమని, దొంగ హామీలను ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ ను ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికి, ప్రజాసేవకు పునఃరాంకితమైన భాజపాకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఖమ్మం గుమ్మం లో కమలంపై ఓటు వేసి భాజపాను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఆశించారు.
అభివృద్ధి ప్రదాత పరిపాలన దక్షిత గల మోదీ నాయకత్వాన్ని బలపరిచి మూడోసారి ప్రధానిగా ఎన్నుకోవటానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని భారీ మెజార్టీతో భాజపాన గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఖమ్మం నుంచి తనను గెలిపించాలని కోరారు.

# అలంపూర్ లో జోరుగా సాగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

అలంపూర్ ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి)రాబోవు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎక్సైజ్ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లీ రవి
అలంపూర్ కేంద్రంలోని జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జోగులాంబ అమ్మవారి దేవాలయం నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ చౌక్ సెంటర్లో ఏర్పాటుచేసిన సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు జూపల్లి కృష్ణారావు, సంపత్ కుమార్ మాట్లాడుతూ మత విద్వేషాలను పెంచి పోషిస్తూ దేశాభివృద్ధిని పదేళ్లుగా సర్వ నాశనం చేసిన బిజెపికి గాని రాష్ట్రాన్ని లూటీ చేసి అవినీతి పాలన సాగించిన టిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు



వేయకుండా అభివృద్ధికి చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మల్లు రవి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీని ప్రారంభించిన

## డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ



గద్వాల ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శశికళ గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పాత డీఎంహెచ్ఓ ఆఫీస్ నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఇట్టి ర్యాలీ లో పలు నినాదాలతో పాత బస్టాండ్ వరకు కొనసాగించారు. డియంహెచ్ఓ మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచనలు మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు అందరూ కూడా కృషి చేయాలని
అన్ని గ్రామాల యందు పట్టణాల యందు నీటి నిల్వలు ఉండకుండా ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరూ డ్రైడే ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆశా కార్యకర్తలకు సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎచ్ఎన్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, డాక్టర్ జి రాజు, సి హెచ్ ఓ. రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, సీసీ వెంకటేష్ ,జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్యాంసుందర్, మక్షుద్, గద్వాల అర్బన్ సెంటర్స్ లక్ష్మీ ,పార్వతమ్మ, హనుమంతు, నర్సింలు, అబ్రహం, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన దళిత జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్

గద్వాల ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ను దళిత జర్నలిస్టుల ఫోరమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాషాపోగు జాన్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. అనంతరం సంఘం ఆదేశాల మేరకు దళిత జర్నలిస్టుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులుగా మంత్రిని ఉండాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించి గౌరవ అధ్యక్షులుగా ఉండేందుకు అంగీకారం తెలిపారు. అనంతరం దళిత జర్నలిస్టుల ఫోరమ్ కమిటిని మరింత బలోపేతం చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. దళిత జర్నలిస్టుల హక్కుల కోసం, సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగత్ ప్రకాశ్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్, వనపర్తి జిల్లా




అధ్యక్షుడు ధనుష్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కొంగళ్ళ కృష్ణయ్య, జర్నలిస్టులు మహేష్, రాథోడ్, రాజు, మేఘరాజు నాయక్, మధు, మిల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి)ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ మలేరియా గురించి ప్రజలు తీసుకోవలిసిన జాగ్రతల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు దోమల వల్ల మలేరియా డెంగీ మెదడు వాపు చికెన్ గున్యా పైలేరియా తదితర వ్యాధులు వచ్చే ప్రమాద ఉన్నందున నీటి నిలువలు లేకుండా చూసుకొని పరిసరాల పరి శుభ్రత పాటించి దోమతెరలు వాడడం, కిటికీలకు జాలీలు పెట్టుకొని, వారానికి ఒకరోజు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించడం ద్వారా కీ టక జనిత వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు కార్యక్రమంలో వైద్య సిబ్బంది నీరజ సమ్ము, కీర్తి, స్వరూప, రాజరమణయ్య, శ్రీనివాస్, రాజమణి ఆశ వర్కర్లు శ్రీలత సుశీల తిరుపతమ్మ, సయ్యద్ మక్బుల్ పాల్గొన్నారు.

# నేటి బస్సు యాత్రను విజయవంతం చేయండి



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 25( వుదయం ప్రతినిధి) పాలమూరు జిల్లా కేంద్రంలో నేడు చేపట్టనున్న కేసీఆర్ బస్సు యాత్రను నారాయణపేట జిల్లా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా చీఫ్ ఎస్ రాజేందర్ రెడ్డి కోరారు.గులాబి దండు కదిలి వచ్చి అధినేతకు స్వాగతం పలకాలి అని ఆయన కోరారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లాలో చేపట్టనున్న గులాబీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బస్సు యాత్రకు నారాయణపేట జిల్లా నుంచి గులాబీ దండు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు.శుక్రవారం రోజు మధ్యాహ్నం జడ్చర్ల పట్టణానికి అక్కడి నుంచి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి కేసిఆర్ బస్సు యాత్ర చేరుకుంటుందని తెలిపారు. నారాయణ పేట జిల్లా లోని 13 మండలాల నుంచి గులాబి పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# చేనేత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.



జయశంక భూపాలపల్లి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి)బతుకుదెరువు కోసం పక్క జిల్లాకు ఉపాధి కోసం వెళ్లి మృత్యువాత పడ్డ సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు ఈగ రాజు 45 సంవత్సరాలు కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం జాతీయ నాయకుడు పంతకాని శ్రీనివాస్ నేత గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు సిరిసిల్లలో ఆర్థిక సంక్షోభంతో ఆర్డర్ లేక మార్కెటింగ్ సౌకర్యం లేక వస్త్ర పరిశ్రమ మూతపడడంతో పొట్టకూటికోసం సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ కు చెందిన చేనేత కార్మికుడు ఈగ రాజు ఉపాధి నిమిత్తం చేనేత పని (రోకడ) కోసం కరీంనగర్ జిల్లా వెదిర గ్రామానికి వెళ్లి మంగళవారం మరణించడంతో ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడింది కొన్ని రోజుల క్రితం ఈగ రాజు కూతురికి వివాహం కూడా జరిపించడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో కురుకుపోయిందని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఈత సరదా విషాదం కాకూడదు

**తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల, చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి.**
**ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలి**
**వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి**



వనపర్తి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి):వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం శ్రీదేవి మెడికల్ స్టోర్ నిర్వాహకులు కారెంగుల శ్రీధర్ రావు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఉమ్మడి మహాదేవపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ కారంగుల ధనంజయరావు మూడవ వర్ధంతిని పురస్కరించుకొని ధనంజయరావు సోదరుడు శ్రీధర్ రావు తోపాటు కుటుంబ సభ్యులు ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గట్టయ్య, సీనియర్ జర్నలిస్టులు గుజ్జేటి శ్రీనివాస్, మిర్జా ముబీన్ అహ్మద్ బేగ్,శ్రీనివాస్, అబ్దుల్ మజీద్, తోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


# ఇంటర్ స్టేట్ ఒలంపియాడ్ లో మెరిసిన స్టేట్ విద్యార్థులు



జన్నారం,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి) మండలంలోని స్లేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సాట్ పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ట్రస్మా ఆధ్వర్యం లో నిర్వహించబడిన సాట్ 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ స్టేట్ ఒలింపిడ్ పరీక్షలో స్లేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న కొమురవెల్లి భరత్ చంద్ర రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించగా,9వ తరగతి విభాగం లో వంగపెల్లి రోషిణీ స్టేట్ ఫస్ట్,7వ తరగతి విభాగం లో మునజ్జా మరియమ్మ, స్టేట్ 3ర్డ్ ర్యాంక్,5వ తరగతి విభాగంలో కొమురవెల్లి రిషిత్ స్టేట్ 3ర్డ్ ర్యాంక్ సాధించగా వారికి పాఠశాల ప్రిన్సిపల్ మేమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను అడ్మిన్స్టేటర్ ఏనుగు రజితరెడ్డి,ఉపాధ్యాయులు కృష్ణ,చంద్రమోహన్,కార్తీక్,రిజ్వాన్,జార్జ్,భానుచందర్ ఇంచార్జి మహేశ్వరి,తల్లిదండ్రులు అభినందించారు.

# పూర్వ ప్రాథమిక విద్యార్థుల తల్లిదండ్రులచే ఈసీసీ డే.

## అంగన్వాడి టీచర్ నల్ల భారతి.



నర్సంపేట ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): నర్సంపేట ప్రాజెక్ట్ పరిధిలో ని నర్సంపేట 4 అంగన్వాడీ కేంద్రం లో పూర్వ ప్రాథమిక విద్య పిల్లల పేరెంట్స్ ను పిలిపించి ఈసీసీఈ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడి టీచర్ నల్లభారతి మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాల ద్వారా ఆటపాటలతో విద్యతో పాటు పిల్లల సాంఘిక శారీరక అభివృద్ధికి పునాది వేయడం జరుగుతుందని తెలిపి, పిల్లల యొక్క వర్క్ బుక్ లనుచూపించడం జరిగింది. గత సంవత్సరం 40 మంది ప్రీస్కూల్ విద్యార్థులు నమోదయ్యారని, సమయపాలనతోపాటు పిల్లల అభివృద్ధి కోసం కృషి చేసామని తెలిపారు. మే నెలలో కూడా పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు పంపాలని తెలిపారు. వేసవిలో పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని తల్లులకు సూచించారు. ఈనాటి ఈ కార్యక్రమంలో ఎ ఎల్ యం ఎస్ సి సభ్యులు క్యాతం తేజశ్రీ, గడ్డం భవాని, అర్ పి వేల్పుల రజిత, ఆయా పైండ్ల సునీత, తల్లులు బల్ల అనూష, కుండె స్రవంతి, కాసాని కృషిత, కట రమ్య, ఆవుల ధనలక్ష్మి, మారుపెల్లి సుజిత, హీరా, హబీబ, రాబియా పిట్టల రవళి, దేవరకొండ శిరీష, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవపల్లిలో కాంగ్రెస్ ప్రచారం

రాజేంద్రనగర్, ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవపల్లి డివిజన్లో కాంగ్రెస్ నేతలు ప్రచారం నిర్వహించారు. ఆదర్శకాలనీలో రంజిత్ రెడ్డి భార్య సీతా రెడ్డి, రాష్ట్ర పాడి పరిశ్రమ ఛైర్మన్ జ్ఞానేశ్వరి ముదిరాజ్ సమక్షంలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. రంజిత్ రెడ్డిని రెండో సారి లోక్ సభకు పంపాలని, చేవెళ్ల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని సీతారెడ్డి పేర్కొన్నారు.

# బీజేవైఎం మండల నూతన కమిటీ ఎన్నిక

చేవెళ్ల, ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి స్థానిక బిజెపి పార్టీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మండల పరిధిలో గల మోకిలా గ్రామంలో నూతనగా బీజేవైఎం మండల కమిటీ వేయడం జరిగింది.
మండల అధ్యక్షుడు రాములు గౌడ్ బీజేవైఎం నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి బొల్లారం శశాంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అనిల్, వైస్ ప్రెసిడెంట్ అప్పారావు, తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

**: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు: అమిత్ కటారియా. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని కలెక్టర్లు, సీపీ, ఎస్పీల హాజరు. పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, ఎప్రిల్25(వుదయం ప్రతినిధి):ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా ఆదేశించారు. ఈ మేరకు అధికారులంతా సమన్వయంతో పారదర్శకంగా పనిచేయాలని పేర్కొన్నారు. గురువారం ఉదయం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పార్లమెంట్ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, సీపీ, ఎస్పీలు, పలువురు అధికారులతో ఎన్నికల పరిశీలకులు సమావేశం అయ్యారు. ఈ మేరకు కరీంనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వివరాలను ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు అమిత్ కటారియా మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు పూర్తయ్య వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సోషల్ మీడియా పోస్టు పై ప్రత్యేక ద్రుష్టి సరించాలని సూచించారు. పార్లమెంటు నియోజకవర్గం పోలీస్ శాఖ పరిశీలకులు మనీష్ చౌదరి మాట్లాడుతూ శాంతియుతంగా ఎన్నికలు పూర్తయ్యేలా పోలీస్ అధికారులు బాధ్యతతో పని చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ ఏ కంప్లైంట్ వచ్చినా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కంట్రోల్ రూమ్ కు ఏ సమయంలోనైనా వచ్చే ఫిర్యాదులపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, నగదు తరలింపు తోపాటు ఓటర్లను ప్రలోభ పెట్టే వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. అధికారులు ఏ సమయంలోనైనా ప్రజల నుంచి వచ్చే కాల్స్ ను రిసీవ్ చేసుకోవాలని పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలు పాటించేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా పెట్టాలని పేర్కొన్నారు. కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉదయం 11:30 నుంచి 12:30 మధ్యలో ఏదైనా ఫిర్యాదులపై ప్రజలు నేరుగా కలువవచ్చని సూచించారు.ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే మాట్లాడుతూ అధికారులు అభ్యర్థుల ఎన్నికల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. అభ్యర్థుల వ్యయం పై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎక్కడ నిబంధన ఉల్లంఘించిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధికారులంతా కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు. కరీంనగర్లోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో 11:30 నుంచి 12:30 వరకు అందుబాటులో ఉంటానని, ఏదైనా ఫిర్యాదులు ఉంటే నేరుగా కలవవచ్చని సూచించారు."పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాం"కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిపార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా జిల్లా యంత్రాంగం తరపున పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. ఈ మేరకు ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, 42 మండలాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం జనాభా 23 లక్షల 83 వేల జనాభా ఉందని తెలిపారు. ఇందులో మొత్తం ఓటర్లు 17 లక్షల 88 వేలు ఉన్నారని, పురుషులు 8 లక్షల 73, 952, మహిళలు తొమ్మిది లక్షల 14 వేల ఉన్నారని చెప్పారు. పిడబ్ల్యుడి ఓటర్లు 41, 718 మంది, 85 సంవత్సరాలు దాటిన ఓటర్లు 13,780 మంది ఉన్నారని తెలిపారు. వీరందరూ ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పార్లమెంట్ పరిధిలో 2194 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఇందులో అన్ని వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా తాగునీరు, నీడ వసతి, క్యూలైన్లు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల నుంచి కొన్ని మండలాలు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి సిరిసిల్ల ఎల్లారెడ్డి పేట గంభీరావుపేట ముస్తాబాద్ తంగళ్ళపల్లి వీర్నపల్లి, ఇల్లంతకుంట, బోయిన్పల్లి, వేములవాడ ,వేములవాడ రూరల్ కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, సిద్దిపేట జిల్లా నుంచి బెజ్జంకి, కోహెడ, అక్కన్నపేట, హుస్నాబాద్, హనుమకొండ జిల్లా నుంచి కమలాపూర్, భీమ్ దేవర పల్లి, ఎల్కతుర్తి , వేలేరు మండలాలు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని మల్యాల, కొడిమ్యాల, కథలాపూర్ మేడిపల్లి భీమారం మండలాలు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయని తెలిపారు. 1484 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మొత్తం పోలింగ్ సిబ్బందిని అధికారులతో కలుపుకొని 13635 మందిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇక్కడ ప్రశాంతంగా పోలింగ్ సాగేలా ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా 106 ఫిర్యాదులు వచ్చాయని ఇందులో 73 ఫిర్యాదులను పరిష్కరించామని పేర్కొన్నారు. సువిధ కింద అనుమతుల కోసం 142 దరఖాస్తులు వచ్చాయని ఇందులో 102 అనుమతులు ఇచ్చామని, 15 ప్రాసెస్ లో ఉన్నాయని వివరించారు. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు 36 మంది అభ్యర్థులు 62 నామినేషన్ వేశారని తెలిపారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటివరకు ఏడు కోట్ల 95 లక్షల నగదును పట్టుకున్నామని వివరించారు. అక్రమంగా తరలిస్తున్న 23 లక్షల 71 వేల విలువగల మద్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. రెండు కిలోల 342 గ్రాముల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. 14 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నగదు సామాగ్రి తరలించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 75 శాతం పోలింగ్ నమోదయిందని, ఈసారి మరింత పెంచేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. స్వీప్ ఆధ్వర్యంలో కొత్త ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. ఈ మేరకు యువత నుంచి మంచి స్పందన వచ్చిందని పేర్కొన్నారు. 46వేల మంది కొత్త ఓటర్లు నమోదయ్యారని వివరించారు. ఎన్నికల నిర్వహణకు 8552 ఈవీఎంలను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే ఏర్పాటు చేసేందుకు అదనంగా ఈవీఎంలను సిద్ధంగా ఉంచుతున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఎక్కడ ఏ ఇబ్బంది రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు."పటిష్ట బందోబస్తు ఏర్పాటు"కరీంనగర్ సిపి అభిషేక్ మోహంతి

పార్లమెంటు ఎన్నికలకు పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి పేర్కొన్నారు. ఎన్నికల పరిశీలకులకు పోలీస్ శాఖ తరపున తీసుకుంటున్న చర్యలను సిపి వివరించారు. ఎన్నికల నేపథ్యంలో ఎప్పటికప్పుడు నగదు సామాగ్రి తరలించకుండా ప్రత్యేక తనిఖీలు చేస్తున్నామని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా తమ శాఖ తరపున ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూస్తామని చెప్పారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నిక్తా పట్నాయక్, సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహజన్, జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, కరీంనగర్ అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్ ఆర్ డి ఓ కే మహేశ్వర్, సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ కీమా నాయక్, హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారీ, కాజీపేట హుస్నాబాద్ ఏసీపీలు తిరుమల్, సతీష్, ఆర్డీవోలు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే వారినే పార్లమెంటుకు పంపండి

**- పాలడుగు నాగార్జున**

**- సీపీఎం అభ్యర్థి జాహంగీర్ గెలుపుకై ప్రచారం**



మర్రిగూడ, ఏప్రిల్ 25, (వుదయం ప్రతినిధి): కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ఉపాధి హామీ చట్టం వచ్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు.గురువారం మర్రిగూడ మండలంలోని నిమ్మలగుట్ట వద్ద ఉపాధి హామీ కూలీలను కలిసి ఓట్లను అభ్యర్థించిన నాగార్జున మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా పేద ప్రజల కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించిన జహంగీర్ ను గెలిపించాలని ఆయన కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్ట కొడుతూ నిధులకు కోత పెడుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసేయాలని ఆలోచన వెనక్కి తీసుకొని పని దినాలు 200 రోజులకు పెంచి గిట్టుబాటు కూలిరేట్లను ఇవ్వాలని కోరారు. అమూల్యమైన ఓటును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వేసి కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపిస్తే ఇలాంటి అనేక చట్టాలను తీసుకురావడానికి దోహదపడుతూ పేద ప్రజల పక్షాన నిలబడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి, మర్రి గూడెం మండలాల కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, ఏర్పుల యాదయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్, రాములు, యాదమ్మ, మారమ్మ, ప్రమీల ,సుధాకర్, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు

# మహాదేవపూర్ అంగన్వాడి సెంటర్ లో అన్యువల్ డే సంబరాలు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ అంగన్వాడి సెంటర్ 5లో అన్యువల్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు గురువారం మహాదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మహాదేవపూర్ మండలకేంద్రంలోని అంగన్వాడి సెంటర్5 లో సిడిపిఓ రాధిక రెడ్డి ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ సత్యవాణి ఆధ్వర్యంలో అన్యువల్ డే సంబరాలను నిర్వహించారు దానిలో భాగంగా అంగన్వాడి సెంటర్లో విద్యాభ్యాసించే మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల చిన్నారుల తల్లిదండ్రులకు అభివృద్ధి సూచిక కార్డులను అందజేసి కార్డులలోని అంశాలను వివరించారు ప్రీ స్కూల్ మెటీరియల్ ను తల్లిదండ్రులకు చూపించి అంగన్వాడి కేంద్రాలలో విద్యాభ్యాసించే విద్యార్థుల అభివృద్ధి కి సంబంధించి వివరించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు హేమలత,వెంకటమ్మ, ఆశా వర్కర్లు రుద్ర,మాధవి,తోపాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నర్సంపేట పిఏసిఎస్ చైర్మన్ గా బొబ్బల రమణారెడ్డి.

**పి ఎస్ ఎస్ చైర్మన్ రమణారెడ్డిని అభినందించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**
**నర్సంపేట మండలం పిఏసిఎస్ చైర్మన్ గా బొబ్బల రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక.**



నర్సంపేట ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): నర్సంపేట మండల పిఏసిఎస్ చైర్మన్గా బొబ్బల రమణ రెడ్డి న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . గత చైర్మన్ పై మార్చి12న పెట్టిన అవిశ్వాసం లో కాంగ్రెస్ పార్టీ నెగ్గింది. అనంతరం గత చైర్మన్ మోరాల మోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో తదుపరి చైర్మన్ ఎన్నికను హైకోర్టు వాయిదా వేయడంతో ఈనెల 21న మోహన్ రెడ్డి పిటిషన్ను రద్దుపరిచి వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్ ను చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఐదు రోజుల తర్వాత నేడు చైర్మన్ ఎన్నికను నిర్వహించగా 13 మంది సభ్యుల గాను 9 మంది సభ్యులు పాల్గొని బొబ్బల రమణారెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిస్టిక్ కోపరేటివ్ సొసైటీ ఆఫీసర్ సంజీవరెడ్డి ఎన్నికల నిర్వహణ అధికారిగా పాల్గొని అధికారికంగా రమణారెడ్డి ఎన్నికను ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు 9 మంది డైరెక్టర్లు మెరుగు శ్రీనివాస్, గుజ్జుల మాధవరెడ్డి, బైరి జనార్దన్ రెడ్డి, దామెర రవి, బానోతు లక్ష్మణ్, తిరుపతి హాజరయ్యారు. అనంతరం రమణారెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వద్దకు వెళ్లి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. రమణారెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్రావు, పిసిసి సభ్యులు రామానంద్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, నిరంజన్ రెడ్డి, దండెం రతన్ కుమార్, గాజుల రమేష్, మెరుగు సాంబయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు యాభై శాతం రిజర్వేషన్లకై సాధించడానికి పోరాటానికి సిద్ధమవుతున్న బీసీ సంఘాలు

జన్నారం,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి) బీసీ కులాల వారికి శాసనసభ, లోక్ సభ ఎన్నికలలో రిజర్వేషన్లు లేక ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలవలేకపోతున్నారని బీసీ నాయకులన్నారు. పోరాటాలు చేస్తున్న రాష్ట్రస్థాయి, జాతీయ సంఘాల ప్రయత్నాలు చూస్తూనే ఉన్నామని, జూన్ నెలలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలైన సర్పంచ్,వార్డ్ మెంబర్లకు మండల అధ్యక్షులు ఎంపీటీసీలకు జడ్పిటిసిలకు ఎన్నికలు జరగనున్న సందర్భంగా కనీసం స్థానిక సంస్థల్లోనైనా 50 శాతం రిజర్వేషన్లు సాధించాలని రాష్ట్రస్థాయి బీసీ సంఘాలు జాతీయ స్థాయి సంఘాలు ప్రయత్నాలు మొదలుపెట్టినాయి.తెలంగాణ రాష్ట్రంలో గతంలో 2019 లో జరిగిన ఎన్నికలలో 34% బీసీలకు రిజర్వేషన్లు కల్పించవలసి ఉండగా టిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం కేవలం 23శాతం మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు ఏర్పాటు చేసి పదకొండు శాతం తగ్గించి వేలాదిమంది సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా గెలవకుండా బీసీల అవకాశాలను దెబ్బతీసినారన్నారు. జూన్ నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్రస్థాయి బీసీ సంఘాలు జాతీయస్థాయి బీసీ సంఘాలు ప్రయత్నాలు మొదలుపెట్టినాయని బిసి కులాల సమాజం కూడా ముందుకు వచ్చి రిజర్వేషన్లు సాధించుకోవటానికి మండలాల స్థాయిలో ధర్నాలు రాస్తారోకోలు నిరాహార దీక్షలు ర్యాలీలు నిర్వహించటానికి ప్రయత్నాలు మొదలు పెడుతున్నాయన్నారు. ప్రభుత్వము నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే బాగుంటుందని బిసి కులాల విద్యావంతులు పరిశీలకులు భావిస్తున్నారని అన్నారు.

# మలేరియా వ్యాధి పట్ల అవగాహన



జన్నారం,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి) మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు ప్రభుత్వ వైద్యులు అవగాహన కల్పించారు.గురువారం రోజున ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆధ్వర్యంలోమలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత,డ్రై డే ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లుపి.సుశీల,రాంబాబు, హెల్త్ అసిస్టెంట్లు కొల్లూరి కమలాకర్,ఎండి.రషీద్ ఖాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.





బయ్యారం ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ లో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో బయ్యారం సంత రోడ్డు నుండి ఇంటింటి ప్రచారం చేస్తూ మహిళలకు బొట్టు పెట్టి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ చేతి గుర్తుకు ఓటు వేయాలని బయ్యారంలో మహిళ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.
మహాలక్ష్మి పథకం తో మహిళ సాధికారిత కోసం పాటు పడిన పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో 6 గ్యారంటీ పథకాలు అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు,ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, బయ్యారం 1.ఎంపీటీసీ తిరుమల శైలజ రెడ్డి,ఎంపీటీసీ 2.తమ్మిశెట్టి కుమారి,సొసైటీ డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణి,మండ రేణుక మాలోద్ పార్వతి, సూరం లక్ష్మి, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కంబాల ముసలయ్య, బయ్యారం పాక్స్ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, మాజీ వైస్ ఎమ్ పి పి వేల్పుల శ్రీనివాస్,జగత్రావ్ పేట ఎంపీటీసీ బానోత్ మోహన్, పాక్స్ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ, మాజీ ఎంపీటీసీ మంగీలాల్,మధుకర్ రాజు,పగడాల శ్రీనివాస్,చెరుకు పల్లి నర్సయ్య, బరిగేల ఉపేందర్,కలింగరెడ్డి, పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా మేయర్ ప్రచారం

మహేశ్వరం ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ లో ఆర్చిడ్ కాలనీ, మెట్రో సిటీ కాలనీ, సి. పి. ఎన్. ఆర్ కాలనీలలో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగురింత పారిజాత నరసింహ రెడ్డి గడపగడప ప్రచారం నిర్వహించారు.

# రాష్ట్ర స్థాయి లో మూడవ ర్యాంకు సాధించిన గొ లుసం శివ



వెల్దండ ఏప్రిల్ 25 (వుద యం ప్రతినిధి) బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో వెల్దండ మండలం భైరాపూర్ గ్రామానికి చెందిన గొల్సం శ్రీను కుమారుడు గోల్సం శివ రాష్ట్ర స్థాయి మూడవ స్థానం సాధించారు.యంపిసి గ్రూపులో 470 కి గానం 467 మార్కులు సాధించారని, అతను చదువుతున్న హైదరాబాదులోని శ్రీ ఆకాష్ జూనియర్ కళాశాల, చంపాపేట్ రసాయన శాస్త్ర అధ్యాపకులు కాసం కార్తిక్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన శివ రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానం సంపాందించటం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్రెడ్డి, అధ్యాపకులు రంగారెడ్డి, రాజేందర్ రెడ్డి, రవి ప్రకాష్, తో పాటు వెల్దండ మండల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు , విద్యార్థి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు

# అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం:

మల్కాజ్గిరి,,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ లో టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి ఎలాంటి మెజార్టీ ఇచ్చారో ఇప్పుడు కూడా అదే విధంగా మెజార్టీ సునీతామహేందర్ రెడ్డికి ఇవ్వాలని కోరారు.

# హిందూ దేవాలయలపైనే ఎందుకు కక్ష సాధింపు చర్యలు...

- ప్రగతినగర్ భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు
- పంచాయతీ ఉన్నపుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు?
- వ్యక్తిగత కక్ష సాధింపులో రామాలయంపై పగ సరికాదు!
- రామాలయంలో అన్న దానం షెడ్ లేకుండా చేయాలని ఇండిపెండెంట్ కార్పొరేటర్ల కుట్ర.
- హిందూ మనోభావాలు దెబ్బతీయకుండా కేసు వాపసు తీసుకోవాలని భక్తుల విన్నపం.









కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సివల్ కార్పొరేషన్ లో అభివృద్ధి చెందిన ప్రాతంగా ప్రగతినగర్ కు మంచి గుర్తింపు ఉన్నది. అల్విన్ ఉద్యోగులు అందరు కలిసి ప్రగతినగర్ కాలనీ ఏర్పాటు చేసుకున్నారు. బాచుపల్లి గ్రామం నుండి విడిపోయిన్నప్పుడు 850 ఎకరాలతో 1996 లో ప్రగతి నగర్ గ్రామ పంచాయతీ ఏర్పడింది. శుభ్రత, ఎటుచుసిన పచ్చని చెట్లతో ప్లాస్టిక్, మద్యం, సిగరెట్, గుట్కా, కూల్ డ్రింక్స్ వంటివి లేకుండా పూర్తిగా నిషేధించి ప్రగతినగర్ ను అభివృద్ధి చేసి ఉత్తమ పంచాయతీ అవార్డు గెలుచుకుంది. అభివృద్ధిలో భాగంగా ఒకే ఆలయ ప్రాంగణంలో శ్రీ పట్టాభి రామాంజనే స్వామి ఆలయం నిర్మించి ప్రగతినగర్ ఆలయ కమిటీ ఏర్పాటు చేసి చైర్మన్ గా చల్లా సుధీర్ రెడ్డి బాధ్యతలు తీసుకుని సుందరమైన వాతావరణంలో ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేసారు. కమ్యూనిస్ట్ నాయకులు, దయాకర్ రెడ్డి గత మున్సిపల్ ఎన్నికల్లో సుధీర్ రెడ్డి కుమారుడు ఇంద్రజిత్ రెడ్డి చేతిలో ఓడిపోవడం జరిగింది. అప్పటి నుండి సుధీర్ రెడ్డిని రాజకీయంగా ఎదురుకొనలేక వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగా పంచాయతీ ఉన్నప్పుడు నుంచి ఉన్న అన్నదానం

షెడ్ తొలగించాలని ఇండిపెండెంట్ కార్పొరేటర్లతో కేసు వేయించి అన్నదానం షెడ్ ను కూల్చాలని కుట్ర చేసారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పంచాయతీ ఉన్నప్పుడు లేని అభ్యంతరము ఇప్పుడు ఎందుకని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రశ్నించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ చైర్మన్ సుదీర్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత కక్ష సాధింపులో రామాలయంపై పగ సాధించటం సరికాదని వారు చూపిస్తున్న డాకుమెంట్స్ 6555/95 ప్రకారం అన్న దానం షెడ్డు కాకుండా సుందరయ్య ఫంక్షన్ హాల్ ఉన్నదని అక్రమ నిర్మాణమే కదా! దానిపై చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. డాక్యూమెంట్ 6555/95 లో ఇతర మతస్తులకు సంబందించిన నిర్మాణలు ఉన్నవి మున్సిపల్ ఆఫీస్, చర్చి, మసీదు, స్కూల్ వాటిపై చర్యలు ఎందుకు తీసుకోరు ? అక్కడ కుడా మౌలిక వసతులు ఉన్నవి వాటిపైన చర్యలు తీసుకోవాలని వాటిని వదిలేసి కేవలం నాపై కక్ష సాధింపులో హిందూ దేవాలయలపై కుట్రలు చేస్తే

మత విద్వేషాలు రెచ్చగిడితే ప్రగతి నగర్ ప్రజలు సహించారు ఊరుకోరు అని హెచ్చరించారు. గత 15 సంవత్సరాలనుండి ప్రభుత్వనికి దేవాలయంకు సంబందించిన అన్ని మౌలిక వసతులపై ప్రభుత్వనికి పన్నులు కడుతున్నామని తెలిపారు.

న్యాయపరమైన చర్యలు చేప్పటి ఆలయ అన్నదానం షెడ్డును, గోశాల షెడ్డును కాపాడుకుంటామని ప్రగతి నగర్ భక్తులు, ప్రజలు, ఆలయ కమిటీ తెలిపారు. ఆలయ పరిరక్షణలో భాగంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు మాట్లాడుతూ ఆలయ రక్షణకు పూర్తి సహకారం అందిస్తామని , ప్రగతినగర్ ఆలయ అన్నదానం షెడ్ ను, గోశాల షెడ్ ను తొలగించడం సరికాదని, హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తే సహిస్తూ ఊరుకునేది లేదని ఈ సందర్బంగా హెచ్చరించారు.

## ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి వరంగల్ రాక.

ప్రత్యేకంగా కలసిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.



నర్సంపేట ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా ముఖ్య అతిధిగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రివర్యులు పుష్కర్ సింగ్ దామినీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మామూనూర్ ఎయిర్ పోర్ట్ నందు స్వాగతం పలికారు.

అనంతరం వేయి స్తంభాల దేవాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు సాగిన యాత్రలో భారీగా బిజెపి శ్రేణులతో పెద్ద ఎత్తున ప్రజల మధ్య నామినేషన్ ర్యాలీ లో పాల్గొన్నారు.

## కిష్టాపురం చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన డిసిపి సీతారాం..



రాయపర్తి ఏప్రిల్ 25 వుదయం ప్రతినిధి:పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వెహికల్ చెకింగ్ లో భాగంగా రాయపర్తి మండలం కృష్ణాపురం క్రాస్ రోడ్ చెక్ పోస్ట్ ను జనగాం డిసిపి సీతారాం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ వాహనదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని వారికి తగు సూచనలు చేయాలని తెలిపారు. వాహనాలను తనిఖీ చేస్తున్నప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలని ,

రాత్రివేళలో వాహనాలను తనిఖీ చేస్తున్నప్పుడు రహదారి పక్కకు వాహనాలను పార్కింగ్ చేసి తనిఖీ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎస్సై వద్దే సందీప్ పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం.

**ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారుల నిర్లక్ష్యం.**

**పేదవారికి ఒక న్యాయంగా ధనవంతులకు ఒక న్యాయంగా వ్యవహరిస్తున్న నర్సంపేట మున్సిపాలిటీ రెవెన్యూ అధికారులు.**

**సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్.**



నర్సంపేట ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ పేదవారికి ఒక న్యాయంగా ధనవంతులకు ఒక న్యాయంగా మున్సిపాలిటీ రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.నర్సంపేట పట్టణంలోని 702 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా కట్టడాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు పేదవారికి ఒక న్యాయంగా ఉన్నవారికి ఒక న్యాయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.నర్సంపేట పట్టణంలో 111 సర్వే నెంబర్ లో నిరుపేద కుటుంబం స్థలం కొనుగోలు చేసి నివాసం ఉండడానికి ఇల్లు కట్టుకుంటుంటే ప్రభుత్వ భూమి అని అనుమతులు లేవని ఆ ఇంటిని రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు కూల్చివేయడం జరిగిందనీ

ప్రభుత్వ భూమి 702 సర్వే నంబర్ లో ఓ ఉన్నత వ్యక్తి రాత్రికి రాత్రి రేకుల షెడ్డుని అక్రమంగా నిర్మాణం చేస్తుంటే ఫిర్యాదు చేసిన ఈరోజు వరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వెనుక ఉన్న మతలాబు ఏమిటి అని ప్రశ్నించారు.

111 సర్వే నెంబర్ లో ఇల్లు కట్టుకునే వ్యక్తి పేదోడు కాబట్టి అతని నుండి ముడుపులు రావు కాబట్టి కూల్చి వేశారని, 702 ప్రభుత్వ భూమిలో మొరంపోసి చదును చేసి ప్లాట్లు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే ఫిర్యాదు చేసిన ఈరోజు వరకు పట్టించుకోకపోవడం అతను ఆర్థికంగా బలమైనటువంటి వ్యక్తి కాబట్టి అతని నుండి ముడుపులు వస్తాయని ఉద్దేశంతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. పట్టణంలో ఇండ్లు లేనీ అనేకమంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు కావాలని ఎన్నిసార్లు విన్నపాలు చేసిన కనీసం స్పందించని అధికారులు, పేదలు ఇంటి స్థలాలు కావాలని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే దాడులు చేసి కేసులు పెట్టే అధికారులు, ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే వారి మీద చర్యలు తీసుకోకుండా కేసులు పెట్టకుండా ప్రభుత్వ భూములను కాపాడకుండా భూకబ్జాదారులకు వంత పాడడం సరికాదని హితవు పలికారు. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సొంత భవనాలు నిర్మాణాలు లేక అద్దె భవనాలల్లో విధులు నిర్వహిస్తున్నారని, అనేక మంది నిలువ నీడ లేని పేదలు ఉన్నారని అన్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలని 702 సర్వే నంబర్ లో అక్రమ కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, నాయకులు మొలుగూరి రాజు, దాసరి నరేష్, మద్దెల నాగరాజు, వీరన్న, వేములపల్లి సుధాకర్, పులి చేరు చందు, జార్జ్ విక్టర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎంసి అభివృద్ధి కోసం బిఆర్ఎస్ కు ఓటు వేయండి...

**: డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్.**

**: బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్.**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 29, 27వ డివిజన్ లో శ్రీ రామ్ కుంట పార్క్, బండారి లేఔట్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బొర్రా దేవి చందు ముదిరాజ్, జ్యోతి నర్సింహా రెడ్డి, పైడి మాధవి, సుజాత, రఘువేంద్ర రావు, బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాకర్స్, ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కాంత్, నర్సింహా రెడ్డి, బొర్రా చందు, చంద్రగిరి సతీష్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు గోపాల్ కృష్ణ ముదిరాజ్, స్వామి, దశరథ్, అజయ్ చౌదరి, అనిల్,దూసకంటి వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్, ఆవుల ఎల్లయ్య, స్టాలిన్ రెడ్డి, నర్సింహా రాజు ,మధుసూదన్ , ప్రవీణ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ మంజరి ,సంధ్య రాణి, మహిళా నాయకులు కల్పనా, రోజా, రాణి, సరస్వతి, మంజుల, యువకులు ప్రవీణ్, ఉమా శంకర్, సన్నీ, మార్నింగ్ వాకర్, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవము అవగాహన సదస్సు.



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులు డాక్టర్ రామారావు పునెం ఆధ్వర్యంలో మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాలతో పాటుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబట్ పల్లిలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సు కార్యక్రమం తో పాటు ర్యాలీలను నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి.డా,మధుసూధన్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్. డా,ఉమాదేవి ఆదేశాలతో మేరకు ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు దోమలు మూతలు లేని నీటి నిల్వలో మాత్రమే గుడ్లు పెడతాయి,అవి పెరిగి పెద్దవై ఇంటి లోపలకు ప్రవేశించి మనిషి రక్తం పీల్చుతాయి. తద్వారా మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు మరియు భోధకాలు వ్యాధులు వ్యాధిగ్రస్తుల నుండి ఆరోగ్యవంతులకు వ్యాపింపజేస్తాయి.అని అన్నారు ఈ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ముందుగా దోమలు పుట్టకుండ చూడాలి, కుట్టకుండ చూసుకోవాలి. దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తి గతముగా కుటుంబ పరంగా తీసుకోవల్సిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఇంటి పరసరాలలో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి ,నీటిని తొలగించాలి. ప్లాస్టిక్ ని పాత్రలు,టైర్లు,పగిలిన,బకెట్లు,తొట్లు,కొబ్బరిబొండాలు, ఖాళీ సిసాలు , డబ్బాలు ఇంటి పరిసరాల్లో లేకుండ చూడాలి,సంపులు,డ్రమ్ములు,నీటితొట్ల మీద మూతలు పెట్టాలి.అని ఒకసారి వాడిపడవేసే ప్లాస్టిక్ సంచులు, కప్పులు,గ్లాసులు ప్రక్కలో ఉన్న మురికి కాల్వలో వేయకూడదు.అని తెలిపారు ఎలాంటి వ్యాధులు ప్రభలిన గ్రామ పెద్దలు, సామాజిక కార్యకర్తలు,నాయకులు స్థానిక ఆరోగ్య సిబ్బందికి తెలియజేసి వారు ఇచ్చే సమాచార సలహాలు సూచనలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమములో డా,విజయ్ కుమార్,యం.ఎల్.హెచ్.పి. సూపర్ వైజర్ మాశూక్ అలీ, తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధి ప్రబలకుండా అవగాహన కార్యక్రమం.





లక్షెట్టిపేట ఏప్రిల్ 25: (వుదయం విలేఖరి):ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో గురువారం గ్రామ ప్రజలకు మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ..పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా ప్రతి వారానికి ఒక రోజు శుక్రవారం చేపట్టవలసిన డ్రై డే ప్రాముఖ్యత గురించి,ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ లక్మణ్ స్వామి, హెల్త్ సూపర్ వైజర్ మార్త, ఫార్మాసిస్ట్ సునీత, ఎం ఎల్ హెచ్ పీ లు , హెల్త్ అసిస్టెంట్లు యం.ఏ.గఫూర్, ఇసాక్ అహ్మద్,ఏఎన్ఎం లు, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో మరణించిన రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్





జగిత్యాల ,ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): అర్బన్ మండలం తిప్పన్న పెట్ గ్రామానికి చెందిన రైతు నలువల నర్సయ్య పొలం పనుల నిమిత్తం వెళ్లి కరెంట్ షాక్ తో మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట చైర్మన్ దావా వసంత సురేష్ , నాయకులు సునీల్, ప్రతాప్,తదితరులు ఉన్నారు.

# శ్రీలక్ష్మీ నృసింహునికి పూజలు

**– సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి రఘురాం**



ధర్మపురి ఏప్రిల్ 25(వుదయం విలేకరి): ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంనకు సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి రఘురాం సతీసమేతంగా స్వామివారిని దర్శించుకోవడానికి రాగా దేవస్థా నం సాంప్రదాయ ప్రకారం అర్చకులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన, అనుబంధ ఆలయాల్లో స్వామివారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ శ్రీ స్వామివారి శేషవస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించగా అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు ముత్యాల శర్మ , ముఖ్య అర్చకులు రమణయ్య అర్చకులు నంభి నరసింహ మూర్తి, ఎస్సై ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆత్రం సుగుణ గెలుపు కోసం జోరుగా , ప్రచారం



కోమురం భీమ్ అసిఫాబాద్, వుదయం ప్రతినిధి: పెంచికల్ పేట్ మండలంలోని మారుమూల ప్రాంతాలైన , అగార్ గూడా, గుండపల్లి, కమ్మర్ గాం , మొర్లగూడా గ్రామాల్లో గురువారం రోజున , పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి , ఆత్రం.సుగుణ, గెలుపు కోసం, సిర్పూర్ నియోజకవర్గ ఇంఛార్జి, రావి. శ్రీనివాస్, ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆదివాసీ మహిళ బిడ్డను , మీరు ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపాలని , రాబోయే రోజుల్లో, మహిళలకు ఎన్ని విధాలుగా ఆదుకోవడానికి , ప్రభుత్వం ముందుంటుందని , కాంగ్రెస్ పార్టీ కి , ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిద్దమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో , మాజీ, సర్పంచ్, లు ఉపాని.సంజీవ్, పాలే.సుధాకర్, మధునయ్య, కో అప్షన్ సభ్యుడు, నజీద్, నాయకులు, సముద్రాల.రాజన్న, బోయిరె.బండన్న, కటేల .బీమయ్యా, పూజారి.వెంకన్న, మరయ్యా, తదితరులు పాల్గొన్నారు. 1

# బాదిత కుటుంబాన్ని పరామర్శ



రాయపర్తి ఏప్రిల్ 25( వుదయం ప్రతినిధి):మండలం గన్నారం గ్రామానికి చెందిన దయ్యాల సోమయ్య అనారోగ్యంతో అకస్మాతుగా మృతి చెందగా వారి కుటుంబాన్ని సోల్జర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి తదనంతరం 25 కిలోల బియ్యం అందించారు ఈ కార్యక్రమంలో సోల్జర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నందనబోయిన సాంబాశివ, ఉపాధ్యక్షు, ఉప అధ్యక్షులు ఏన్, ప్రభుదావా, కార్యదర్శి యం, వంశీ, సోమరాజు, సాంబరాజు, సాగర్, సాయి, శ్రీకాంత్, ప్రవీణ్, రాజు, మహేష్, రమేష్, నిఖిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలి కుర్చీలతో సర్వసభ్య సమావేశం





కోమురం భీమ్ అసిఫాబాద్, వుదయం ప్రతినిధి: పెంచికల్ పేట్ మండలంలోని రైతు వేదిక ఆధ్వర్యంలో, గురువారం రోజున సర్వసభ్య సమావేశం, ఏర్పాటు చేశారు. కానీ ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ, లు ,ఏ ఒక్కరూ కూడా, రాకపోవడంతో, కాలి కుర్చీలు దర్శనమిచ్చాయి. దింతో అధికారులు ఏమి చెయ్యలేక , సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని ఎంపీడీఓ, ఆల్బర్ట్ తెలిపారు.

# ఆరూరి రమేష్ నామినేషన్ కు తరలిన నారాయణగిరి బిజెపి కార్యకర్తలు

ధర్మసాగర్ వుదయం ప్రతినిధి, 2024 గురువారం 25: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామం నుండి స్టేషన్ గణపురం నియోజకవర్గం కో కన్వీనర్ గురజాల వీరన్న ఆధ్వర్యంలో నారాయణగిరిగ్రామానికి చెందిన బిజెపికార్యకర్తలు స్వచ్ఛందంగా నినాదాలు చేస్తూ! ఆరూరిమాఅండ. తనగెలుపేలక్ష్యసాధనగా నామినేషన్ కార్యక్రమానికితరలి వెళ్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి దుస్స. రాములు. నారాయణగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు పెట్టుబడి కృష్ణమూర్తి. బత్తిని సాంబరాజు. బండి రాజు. దుస్సా రజని బాబు. మాచర్ల చింటుగౌడ్,



ఎండి అబ్దుల్ నబీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వనపర్తి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): పెబ్బేరు మండల పరిధిలోని మాలపల్లి గ్రామ సమీపంలో శాఖాపురం (వై) నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లలను గురువారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్



వాసుదేవరావు సీజ్ చేసినట్లు తెలిపారు.

# మోదీ బాటే ముద్దు.. మోసగాళ్ల మాట వద్దు

**– గ్యారెంటీ అంటే నరేంద్ర మోదీ గ్యారెంటీనే**
**– 400 సీట్లలో ఖమ్మం భాగస్వామ్యం కావాలి**
**– గత పాలకులు ఖమ్మం అభివృద్ధి మరిచారు ..**
**– కారేపల్లి లో వినోద్ రావు కి ఘన స్వాగతం**



వైరా ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి): ఎన్నికల వేళ మోసపూరిత మాటలతో అనేక పార్టీల వారు వస్తుంటారని వారిని నమ్మి మోసపోవద్దని, మోడీ దే నిఖార్సైన గ్యారంటీ అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సింగరేణి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద వినోద్ రావుకు మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడినుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో వినోద్ రావు మాట్లాడుతూ– అభయహస్తం గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. గ్యారెంటీ అంటే కేవలం మోదీ ఇచ్చే గ్యారెంటీ మాత్రమేనని, అది ఖచ్చితంగా నెరవేరే గ్యారెంటీ అని తెలిపారు. దేశం సురక్షితంగా ఉంటేనే దేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు సురక్షితంగా ఉంటారన్నారు. భారతదేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. గత పది ఏళ్లలో మోడీ నాయకత్వంలో భారతదేశ అగ్రదేశాల సరసన చేరిందన్నారు. భారతీయ జనతా పార్టీ ఎంపీ లేకపోవడంతో ఖమ్మం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఖమ్మం ప్రజలకు అవసరమైన విద్యా, వైద్యం పరిశ్రమలకు సంబంధించిన ఒక్క సదుపాయం కూడా సరిగా లేదన్నారు. గ్రామం నుంచి దేశం వరకు అభివృద్ధి మంత్రంగా అవినీతి రహితంగా పాలన సాగిస్తున్న భారతీయ జనతా పార్టీ రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో 400 సీట్లను గెలుచుకోబోతుందని, అందులో ఖమ్మం సీటును సైతం భాగస్వామ్యం చేయడానికి ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేయాలని కోరారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఏ గ్రామంలోకి వెళ్లిన అవకాశాలు మెండుగా ఉన్నాయని, పాలకుల దూరదృష్టి లోపంతో అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారన్నారు. కారేపల్లి జంక్షన్ లో సైతం రైలు సమస్యలు తనకు తెలుసునని పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందిన వెంటనే రైలు సమస్యలను పరిష్కరిస్తానన్నారు. భారతీయ జనతా పార్టీలోని అన్ని వర్గాలకు సముచితం స్థానం లభిస్తుందని గిరిజన మహిళలకు దేశ రాష్ట్రపతిగా అవకాశం కల్పించారన్నారు. ప్రతిపక్షాల మోసపూరిత మాటలలో పడి ప్రజలు నష్టపోవద్దని కోరారు. ప్రజల తలలో నాలుకలా ఎప్పటికీ పనిచేస్తానని అన్నారు. అంతకుముందు బాబాసాహెబ్ అంబేద్కర్, కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ప్రతి దుకాణం తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య శ్యామ్ రాథోడ్, వైరా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధులు కల్తీ రాంప్రసాద్, దొడ్డ అరుణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోళ్ళ బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, సింగరేణి మండల అధ్యక్షుడు ధనసరి శ్రీను, ప్రధాన కార్యదర్శులు కొండపల్లి ప్రదీప్, మల్లేష్, సీనియర్ నాయకులు తురక నారాయణ, నాయకులు తాళ్లూరి రాంబాబు, పోదెం రామ్మూర్తి, సుజాత, చిరునోముల రామారావు, భాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం మతోన్మాద బిజెపిని ఓడించండి


**– ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్ట బేడుతున్న బీజేపీ కి ఓట్లు అడిగే హక్కు ఎక్కడిది?**
**– దేశ ప్రయోజనాల కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండిలి**
**– యం వి రమణ, లెల్లెల. బాలకృష్ణ రాష్ట్ర కమిటీ సభ్యులు**



జగిత్యాల జిల్లా,ఏప్రిల్ 25 ( వుదయం ప్రతినిధి): సిపిఎం జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం కర్తవ్యం అనే అంశంపై జగిత్యాల జిల్లా సదస్సు జరిగింది, జి తిరుపతి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యం వి రమణ పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ అనుకూల విధానాలతో కోట్లాది రూపాయల ప్రజల ఆస్తులను కొల్లగొడుతూ ఒక శాతం ఉన్న బడా పెట్టుబడిదారుల కొమ్ముగాస్తు మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్న మతోన్మాద బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రజాస్వామ్యం ను కాపాడాలని జగిత్యాల ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యం వి రమణ సి పి ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిజెపి పాలనలో కార్పొరేట్ మతోన్మాద విధానాలు బలపడ్డాయని వీటికి వ్యతిరేకంగా నికరంగా పోరాడింది దేశంలో వామపక్షాలే అని అన్నారు, నరేంద్ర మోడీ గుజరాత్ మోడల్ అని చెబుతున్న గుజరాత్ లో కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 15 శాతం పైగా పేదరికం అష్ట దరిద్రులు పెరిగారని చెప్పారు. ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం ఇది 30% పైగా ఉంటుందని అన్నారు . కానీ కేరళలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే 0.7% లోపలే పేదరికం ఉందని పేర్కొనడం ఉపాధి ,ఉద్యోగ కల్పన మానవ అభివృద్ధి అందరికీ నివాసం కల్పించిదని ప్రభుత్వా నివేదికలే చెబుతున్నాయని అన్నారు. శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులు, రైతాంగం, కార్మికులు ,కౌలు రైతులకు మేలు జరగాలంటే తిరిగి వామపక్ష అభ్యర్థులను గెలిపించుకోవడం వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కేరళ మోడల్ నేడు దేశానికి అవసరం అని చెప్పారు. దేశంలో బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అమ్ముతుంటే వాటిని కేరళ ప్రభుత్వం తీసుకోని ప్రభుత్వ రంగంలో నడుపుతున్నదని తెలిపారు. దేశంలో రైతుల నల్లచట్టాలు, నిరుద్యోగ సమస్య మరియు నూతన జాతీయ విద్యావిధానం, కార్మికుల నష్టం చేసే లేబర్ కోడ్లను,సిఎఎ లాంటి ప్రజా వ్యతిరేక చట్టాలు కార్పోరేట్ శక్తులకు ఉపయోగం కల్గేలా తీసుకుని వచ్చిన వాటికి వ్యతిరేకంగా పోరాడిందని గుర్తుచేశారు. పార్లమెంట్ లో వామపక్ష పార్టీలు లేకపోవడం వల్లన ప్రజలకు ఎలాంటి నష్టం జరిగిందో దేశ ప్రజలు ఆలోచించాలని అన్నారు యూ.పి.ఎ.–1 ప్రభుత్వం ఉన్నప్పుడు కమ్యూనిస్టులు పార్లమెంట్ లో ఉండటం వల్ల ప్రజా అనుకూల చట్టాలు చేయించి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పని చేశారని తెలిపారు. అందుకే దేశాన్ని కార్పొరేట్, మతోన్మాద విధానాలతో నష్టం చేస్తున్న బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఇండియా కూటమి అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు లిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూలి గత 10ఏండ్ల కాలంలో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారని అన్నారు.రాజ్యాంగ మౌలిక సూత్రాలను మర్చి మనుస్మృతిని అమలు చేయాలనీ బీజేపీ చూస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీ ని ఒడించడం ప్రజల ముందున కర్తవ్యం అని అన్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా హామీ ఎందుకు అమలు చేయలేదని అన్నారు.దేశ ప్రజల అకౌంట్ లలో నల్లదనం 15 లక్షల రూపాయలు వేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసినరాని అన్నారు. ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్న బీజేపీ కి బుద్ధి చెప్పాలని అన్నారు.ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని జైళ్ళల్లో పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లిసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఇందూరి సులోచన, ఎంఏ చౌదరి, పార్టీ నాయకులు గర్వందుల రమేష్, బచ్చల వినోద్, వేములపల్లి వెంకటాచారి, కుంచం శంకర్,మల్యాల సురేష్, రజియా సుల్తానా,కౌసర్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి లో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

**– జెండా ఊపి ప్రారంభించిన జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్యశాఖ ఆధికారి**
**– దోమలు కుట్టకుండా పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**
**– ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వుండాలి**
**– నావి మలేరియా వ్యాధిని అరికట్టవచ్చు**
**– జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్యశాఖ ఆధికారి డాక్టర్ శ్రీనివాసులు**



వనపర్తి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్యశాఖ ఆధికారి డాక్టర్ శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్యశాఖ ఆధికారి డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అనాఫిలిష్ ఆడాదోమ కుట్టుట వలన మలేరియా జ్వరం వస్తుందని తెలిపారు. దోమలు 4 రకాలు అని అనాపిలిస్ దోమ నుండి మలేరియా జ్వరం, క్యూలెక్స్ దోమ నుండి భోదకాలు, మెదడు వాపు వ్యాధి, అడిస్ దోమ నుండి డెంగీ, చికెన్ గునియా, మన్సూనైడ్స్ దోమ నుండి బోదకాలు,దోమలు మూతలు లేని నీటి నిల్వలో మాత్రమే గ్రుడ్లు పెడతాయి అవి పెరిగి పెద్దవై ఇంటిలోపాలకు ప్రవేశించి మనిషి రక్తం పీలుచుతాయని, తధావరా మలేరియా, డెంగీ చికెన్ గునియా మెదడు వాపు భోదకాలు వ్యాధులు వస్తాయని సూచించారు. వ్యాధి గ్రాస్తుల నుండి ఆరోగ్య వంతులకు వ్యాపించ గలవు అని ఆయన తెలిపారు. దోమలు కుట్టకుండా పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వుండాలని తెలిపారు. పనికి రాణి పాత్రలు, పాత టైరులు, కొబ్బరి చిప్పలు, పగిలి పోయిన టోట్లు, పగిలి పోయిన బకెట్స్ ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ఆయన కోరారు. దోమతేరాలు వాడడం అలవాటు చేసుకోవాలని సూచించారు. మలేరియా వ్యాధి గ్రాస్తులను గుర్తించడం, రక్త పరీక్షల ద్వారా నిర్ధారణ చేయడం, పూర్తి చికిత్స తగిన ఏర్పాట్లు చేయడం, ఏంటి లార్వా ఆపరేషన్స్ చేయడం, ఫాగ్గింగ్ చేయడం, మొదలగు నావి మలేరియా వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ కుమారస్వామి, సిహెచ్ ఓ శ్రీనివాసజీ, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ మధు, బాలస్వామి, ఎంపిహెచ్ ఇఓ చంద్రయ్య, సూపర్వైజర్ మహేష్ మరియు హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, నర్సింగ్ కళాశాల లెక్చరర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు,ఆశాలు పాల్గొన్నారు.

## నామినేషన్ కు మద్దతుగా బయలుదేరిన కార్యకర్తలు



కుకునూర్ పల్లి 25ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): కుకునూర్ పల్లి మండలం గ్రామాల నుండి స్వాచందంగా బి ఆర్ ఎస్ అభ్యర్థి పి వెంకట్రాంరెడ్డి మెదక్ లొ నామినేషన్ కు మద్దతుగా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు బయలుదేరారు.

# శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో ఘనంగావీడ్కోలు ,పార్టీ

మంచిర్యాల ఏప్రిల్ 25వు దయం : శ్రీహర్ష డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంచిర్యాల గార్డెన్ వేంపల్లి నందు వీడ్కోలు ,పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ ఫేర్వెల్ పార్టీలో కళాశాల కరస్పాండెంట్ పల్లె భూమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కష్టపడి శ్రద్ధతో చదవాలని మంచి మార్కులతో ఉత్తీర్ణులై కళాశాల కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు ఇందులో కళాశాలలో క్రికెట్ ఆడి మంచి ప్రతిభ కనబరిచిన జట్టుకు బహుమతులు అందజేశారు మరియు క్విజ్, చెస్,ఎస్సైరైటింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కూడా బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోటు మనోహర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అనిత ఠాకూర్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కావున ఈ వార్తను మీ పత్రికలో ప్రచురించమని



## బి ఫామ్ అందజేసిన కాంగ్రెస్ నేతలు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 25( వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అభ్యర్థిత్వ బిఫాం పత్రాలను గురువారం అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రవి గుగులోత్ కు నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి,గద్వాల,మహబూబ్ నగర్,నారాయణ పేట జిల్లాల జడ్పీ చైర్మన్లు సరిత,స్వర్ణ సుధాకర్ రెడ్డి,వనజమ్మలతో కలిసి వంశీచంద్ రెడ్డి సతీమణి చల్లా అశ్లేషా రెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## బిజెపి సిద్దిపేట సభలో జనం



కుకునూర్ పల్లి 25ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): కుకునూర్ పల్లి మండలం నుండి సిద్దిపేట లొ తలపెట్టిన బిజెపి సభకు అమితాషా గారు వస్తున్న సందర్బంగా పెద్ద ఎత్తులో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు వెళ్లడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపన ఎన్నికల ప్రచారం





లక్షెట్టిపేట ఏప్రిల్ 25:(వుదయం విలేఖరి) :పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు లక్షెట్టిపేట మున్సిపాలిటీ లోని ఐదో వార్డ్ అధ్యక్షుడు నవాబ్ ఖాన్ మరియు గుత్తికొండ శ్రీధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పెద్దపల్లి నియోజకవర్గం అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ నీ గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది అంతేకాకుండా వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు మినుముల శాంతి కుమార్, గరిసె రవి, అయ్యుబ్, అజ్జు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## అంబేద్కర్ చౌరస్తాలో షెడ్డును నిర్మించడం హర్షనీయం

- అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు
- అధికారుల స్పందనకు వందనం




లక్షెట్టిపేట ఏప్రిల్ 25: (వుదయం విలేఖరి):పట్టణంలోని ఉత్కూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడంతో అధికారులు స్పందించి ప్రయాణికుల కోసం తాత్కాలిక షెడ్డు నిర్మించడం చాలా హర్షనీయమని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు పేర్కొన్నారు. గురువారం అయన స్థానిక నాయకులతో కలిసి నూతనంగా నిర్మించిన తాత్కాలిక షెడ్డును పరిశీలించి ప్రయాణికులతో మాట్లాడారు. రాజు మాట్లాడుతూ.. 24 గంటల్లో స్పందించిన మున్సిపల్, ఆర్టీసీ, పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, గరిసే రవీందర్, శ్రీనివాస్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## పెబ్బేరు లో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



వనపర్తి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ పురవీధుల నుండి ఆశా కార్యకర్తలచే ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ వినీల రాణి, సిహెచ్ ఓ జ్యోతి, హెల్త్ సూపర్వైజర్స్ సూర్య నారాయణ, వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్లు రాజశేఖర్, తిరుపతయ్య, ఎ ఏఎన్ఎంలు వెంకటమ్మ, జయశ్రీ, మౌనిక మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ

- ఈజీఎస్ పనులపై సమీక్ష
- డిఆర్ డిఓ కౌసల్యాదేవి.
- ఏపీవో కీర్తి సునీత.



ఖానాపురం ఏప్రిల్ 25 వుదయం ప్రతినిధి: మండలంలోని బుధరావుపేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డిఆర్ డిఓ కౌసల్యాదేవి పనులను తనిఖీ చేసినట్లు ఏపీవో కీర్తి సునీత తెలిపారు. చెరువు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన డిఆర్ డిఓ ఉపాధి కూలీలతో పాలు విషయాలను మాట్లాడారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈజిఎస్ అధికారులతో సిబ్బందితో సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేయాలని ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి పనుల వద్ద కూలీలకు అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఈజిఎస్ అధికారులను సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, టిఏలు, కంప్యూటర్ ఆపరేటర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా పార్లమెంట్ ఎన్నికల ఇంటింటి ప్రచారం



వనపర్తి ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): దేశం కోసం మోడీ మోడీ కోసం మనం నినాదంతో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో జోరుగా బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చే విధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా పెబ్బేరు మున్సిపాలిటీలో ప్రచారంలో పాల్గొని బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జెఈఈ అడ్వాన్స్ కు 19 మంది విద్యార్థులు అర్హత

- ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాసస్వామి.






ఖానాపురం ఏప్రిల్ 25 వుదయం ప్రతినిధి: మండలంలోని అశోక్ నగర్ గ్రామ శివారులోని తెలంగాణ గిరిజన సంక్షేమ సైనిక్ స్కూల్ 19 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించినట్లు సైనిక్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనివాసస్వామి తెలిపారు. సందర్భంగా సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బుధవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో సైనిక్ స్కూల్ విద్యార్థులు 40 మంది పరీక్షలు రాయగా 19 మంది విద్యార్థులు మెయిన్స్ కు అర్హత సాధించినట్లు డైరెక్టర్ తెలుపుతూ మెయిన్స్ కు అర్హత సాధించిన 19వ విద్యార్థులను డైరెక్టర్ ఎడ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ బి వెంకటేశ్వర్లు అధ్యాపక బృందము రఘుబాబుతో కలిసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందంతోపాటు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత (బొడ్రాయి) యంత్ర విగ్రహ ప్రతిష్టాపన

- శుక్రవారం ఉదయం 11: 29 నిమిషాలకు.
- గ్రామ ఆలయ ఉత్సవ కమిటీ.





ఖానాపురం ఏప్రిల్ 25 వుదయం ప్రతినిధి: మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని అంగరంగ వైభవ నేడు శుక్రవారం ఉదయం 11: 29 నిమిషాలకు గ్రామ దేవత (బొడ్రాయి) యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంను అశేష భక్తుల నడుమ అంగరంగ వైభవంగా వేద పండితుల సమక్షంలో కన్నుల పండుగగా ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ ఆలయ ఉత్సవ కమిటీ బాధ్యులు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24 పూజా కార్యక్రమం ప్రారంభమై 26న యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో పూజా కార్యక్రమాలు పూర్తి అవుతాయని వారు తెలుపుతూ గురువారం ఉదయం మంచి సాయంత్రం వరకు వివిధ రకాల పూజలు హెూమాలు నిర్వహించి గ్రామ దేవత (బొడ్రాయి) ధాన్యాధివాసం, పుష్పాదివాసము, మంత్రపుష్పం అనంతరం భక్తులకు అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు.

అలాగే రేపటి యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొని గ్రామ దేవత (బొడ్రాయి) కృపకు పాత్రులు కాగలరని ప్రజలకు భక్తులకు తెలిపారు.

# దేశంలో మోడీ గాలి వీస్తుంది

- నరేంద్ర మోడీని బలపరిచి మూడోసారి ప్రధాని నీ చేద్దాం
- అబ్ కి బార్ చార్ సౌ పార్
- భరత్ ను గెలిపించి మోడీకి బహుమతి ఇద్దాం
- గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర బాయ్ పటేల్



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 25(వుదయం ప్రతినిధి): దేశంలో మోడీ గాలి వీస్తుందని ఈసారి 400 సీట్లు సాధించి మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర బాయ్ పటేల్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి బిజెపి అభ్యర్థిగా ప్రసాద్ నామినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్ లో ప్రసంగించారు. ఈ సందర్భంగా భూపేంద్ర బాయ్ పటేల్ మాట్లాడుతూ దేశంలో ఆధారం లేని అభాగ్యులకు ఆధారం, గ్యారెంటీ నరేంద్ర మోడీ అని ఆయన అన్నారు. దేశంలో అవినీతి అక్రమాలను అరికట్టడం, ధరల నియంత్రణ, దేశ అభివృద్ధి లో మోడీ ప్రధాన భూమిక పోషించి దేశాన్ని అగ్రగామి గా నిలిపారని ఆయన అన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి ఒక గుర్తింపు తీసుకువచ్చి ప్రపంచ దృష్టిని భారతదేశం వైపుకు మలిపిన గొప్ప నాయకులు నరేంద్ర మోడీ అని ఆయన అభివర్ణించారు.. దేశానికి నేడు మోడీ అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే ఒక పవర్ ఫుల్ నేతగా మోడీ పేరు తెచ్చుకున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఎన్నికలలో మోడీ కంటే మించిన బలమైన నాయకుడు లేడన్నారు. దేశ వికాసానికి బిజెపి ఒక్కటే ప్రామాణికమని దానికి ప్రధానిగా మోడీ మాత్రమే అర్హుడని భూపేంద్ర పటేల్ అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ నిర్మాణంలో బిజెపి ప్రభుత్వం,మోడీ పాత్ర కీలక మన్నారు. కోట్లాదిమందికి ఉచిత రేషన్ తోపాటు భరోసా కల్పించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరుగా గత మూడు దశాబ్దాలుగా రాజకీయాలలో ఉన్న పోతుగంటి రాములు ఎమ్మెల్యేగా ఎంపీగా ఈ ప్రాంతంలో మంచి పేరు సంపాదించారన్నారు. నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థిగా ఆయన తనయుడు పోతుగంటి భరత్ ప్రసాద్ ను బిజెపి నాగర్ కర్నూల్ స్థానాన్ని కేటాయించిందని ఆయనను ఎంపీగా గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత రావడానికి పదేళ్ల సమయం పడితే అదే కాంగ్రెస్ పార్టీకి కేవలం వంద రోజులలో నే ప్రజల తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క పథకాన్ని కూడా పకడ్బందీగా అమలు చేయకుండా ప్రచారం చేసుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో అవి అమలు కాకపోవడం వల్లే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. జూన్ రెండవ వారంలో మూడోసారి మోడీని ప్రధానిని చూడాలంటే నాగర్కర్నూల్ పార్లమెంట్ నుంచి భరత్ ప్రసాద్ ను ఎంపీగా గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ సారథ్యంలో అవినీతి నిర్మూలన కుటుంబ పాలన నిర్మూలన నూతన విద్యా విధానం అమలు ట్రిపుల్ తలా వంటి వి రద్దు చేయడం జరిగిందన్నారు. 500 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రామ మందిరాన్ని నిర్మించిన ఘనత బిజెపి సర్కార్ కే దక్కిందన్నారు. 370 ఆర్టికల్ ను రద్దు చేయడం జరిగిందని కిషన్ రెడ్డి అన్నారు. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రపంచ దేశాల గుర్తింపు పొందిందని ఆయన అన్నారు. రైతు భరోసా 15000 అందలేదని రైతుల రుణమాఫీ అందలేదని పెన్షన్ పెంచలేదని కిషన్ రెడ్డి అన్నారు. ప్రజలకు హామీలు ఇచ్చి విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కార్చి పాత పెట్టాలని కిషన్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎంపీ బరిలో తన తనయుడు ఉన్నాడని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న ఉత్సాహాన్ని చూస్తుంటే తాను గెలుపొందానంత ఆనందం వేస్తుందన్నారు. మీ ఉత్సాహాన్ని బట్టి చూస్తే ఖచ్చితంగా మోడీ మూడవసారి ప్రధాని కావడం ఖాయమన్నారు. మీ ఆశీర్వాదం ఉంటే యువకుడిగా విజయం సాధించి మరో 20 ఏళ్ల పాటు మీకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. బిజెపి శ్రేణులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు బిజెపి గెలుపు కోసం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు. నియోజకవర్గ ఇన్చార్జ్ దిలీపాచారి. డిసిసిబి డైరెక్టర్, ఏపీ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్ రెడ్డి లతోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్లో నడ్డా రోడ్ షో ని విజయవంతం చేయండి..

- బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 25,(వుదయం ప్రతినిధి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంటు బిజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ నీ భారీ మెజార్టీతో గెలిపించడానికి భాగంగా నిజాంపేట్ భవ్యసానంద్ నుండి అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రోడ్ షో ఈనెల 29 సోమవారం సాయంత్రం 6 గంటలకు ఉంటుందని, ఈ రోడ్ షో కి నిజాంపేట్ కార్పొరేషన్ పౌరులందరూ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్నికి మద్దతిస్తూ పాల్గొనాలని రోడ్డు షో ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు కోరడం జరిగింది. ఈ కార్యక్రమం నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. రోడ్డు షో విజయవంతం చేయడానికి సీనియర్ నాయకులతో అంతర్గత సమావేశం, రోడ్డు షో జరిగే ప్రాంతాన్ని బిజెపి నాయకులు అందరు కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, మాజీ ఉపాధ్యక్షులు జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటరీ ప్రబారి, ఆర్కే శ్రీనివాస్ పార్లమెంట్ కన్వీనర్, సీనియర్ నాయకులు ఈటల భద్రయ్య, గోపి ,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, విగ్నేష్, శంకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి మల్లేష్ యాదవ్ దుర్యోధనరావు, పత్తి సతీష్, సాయినాథ్ రెడ్డి, అడ్వకేట్ కేశవ్ యాదవ్, సుమన్ రావు, బిక్షపతి యాదవ్, అరుణ్ రావు, సుబ్బారావు, వాసు, తదితరులు పాల్గొన్నారు.



# సినిమా



## ఈ తెలుగునటి ఒకప్పుడు సల్మాన్ ఖాన్ హీరోయిన్

అగ్ర దర్శకుడు రాజమౌళి దర్శకత్వం వహించిన 'మర్యాద రామన్న' అంటే ఠక్కున గుర్తుకు వచ్చేది ఆ సినిమాలో కథానాయకురాలు సలోని. ఆ సినిమాలో సునీల్ కథానాయకుడు, ఇంకో ప్రధాన పాత్రలో బ్రహ్మాజీ కనిపిస్తారు. ఈ సినిమా పెద్ద విజయం సాధించటమే కాకుండా, ఇందులో నటించిన సలోని నటనని అందరూ ప్రశంసించారు. సలోని అసలు పేరు వందన అని ఎంతమందికి తెలుసు. ముంబైలో పుట్టి పెరిగిన ఆమె ముందుగా హిందీ సినిమా ' దిల్ పరదేశి హెూ గయా' తో ఆరంగేట్రం చేసింది. తర్వాత 'ధన 51' తో తెలుగులోకి అడుగుపెట్టింది. ఇందులో సుమంత్ కథానాయకుడు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర అంతగా నడవలేదు. ఈ సినిమా తర్వాత తరుణ్ పక్కన 'ఒక వూరిలో' అనే సినిమా చేసింది సలోని, ఈ సినిమా కూడా విజయం సాధించలేదు. సిద్ధార్థ్ తో చేసిన 'చుక్కలో చంద్రుడు' పరవాలేదు అనిపించింది. ఇలా వరసగా తెలుగు సినిమాలు చేస్తున్న సలోని కి హిందీలో సల్మాన్ ఖాన్ పక్కన చేసే అవకాశం వచ్చింది. 'సావన్: ది లవ్ సీజన్' అనే హిందీ సినిమాలో సల్మాన్ ఖాన్ ప్రేయసిగా చేసి అందరి ప్రసంశలు అందుకుంది సలోని. ఎందుకో ఆమె కెరీర్ హిందీలో అంతగా సాగలేదు. ఆ తర్వాత తమిళ్, కన్నడ సినిమాలు చేసి అక్కడ మంచి పేరు సంపాదించింది. అప్పుడు ఎస్ఎస్ రాజమౌళి తన 'మగధీర' సినిమాలో సలోని కి ఒక చిన్న పాత్ర ఇచ్చారు. రామ్ చరణ్, కాజల్ అగర్వాల్ జంటగా నటించిన ఈ సినిమా అప్పట్లో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. సలోని చేసిన చిన్న పాత్రకే మంచి ప్రసంశలు రావటంతో, రాజమౌళి ఆమెని తన తదుపరి సినిమా 'మర్యాద రామన్న'లో కథానాయకురాలిగా అవకాశం ఇచ్చారు. ఆ సినిమా పెద్ద హిట్ అయింది. ఆ తరువాత అడపా తడపా సినిమాలు చేస్తూనే వుంది సలోని, కానీ పెద్ద బ్రేక్ అయితే మాత్రం ఆమెకి రాలేదు అనే చెప్పాలి. వెంకటేష్ పక్కన నటించిన 'బాడీ గార్డ్' సినిమాలో సలోని చేసిన నటనకి బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్ గా సైమా అవార్డు వచ్చింది.



## ఎమోషనల్ కామెంట్స్ చేసిన ఇలియానా



తెలుగు ప్రేక్షకులకు ఇలియానా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దేవదాసు సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయమైన ఈ ముద్దుగుమ్మ పోకిరి సినిమాతో స్టార్ హీరోయిన్గా గుర్తింపు తెచ్చుకుంది. పోకిరిసినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకి వరుస సినిమాల్లో స్టార్ హీరోల సరసన నటించే అవకాశాన్ని దక్కించుకుంది. అలా ఇప్పటివరకు టాలీవుడ్ లో ఉన్న దాదాపుగా అందరూ స్టార్ హీరోలు సరసన నటించిం ది. ఈ నేపథ్యంలోనే కెరియర్ సాఫీగా సాగుతున్న సమయంలో బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. అలా టాలీవుడ్ ని విడిచి వెళ్లడంతో ఇలియానా కెరియర్ డౌన్ అయిపోయింది.ఇకపోతే ఇలియానా కంటే ముందు వచ్చిన త్రిష శ్రేయా వంటి స్టార్ హీరోయిన్లు ఎప్పటికీ హీరోయిన్లుగా రాణిస్తున్నారు. కానీ ఇలియానా మాత్రం టాలీవుడ్ ని వదిలి బాలీవుడ్ కి వెళ్లడంతో టాలీవుడ్ లో తన క్రేజ్ మొత్తం పడిపోయింది. అంతేకాదు అప్పట్లో ఇలియానాకి సంబంధించిన ప్రేమ వ్యవహారాలు టాలీవుడ్ ని ఒక ఊపు ఊపేసాయి. బ్రేకప్ ల వల్ల ఎంతో కృంగిపోయిన ఇలియానా ఒక ఆస్ట్రేలియన్ ఫోటోగ్రాఫర్ ని ప్రేమించింది కొంతకాలం కలిసే ఉన్నప్పటికీ ఇద్దరికీ బ్రేకప్ కావడంతో డిప్రెషన్ లోకి వెళ్లిన ఇలియానా తిరిగి కోలుకొని మరొక వ్యక్తిని ప్రేమించి ఒక బిడ్డకు తల్లి కూడా అయింది. ప్రస్తుతం తన భర్త కొడుకుతో సంతోషంగా ఉంది. ప్రస్తుతం కొడుకు, భర్తతో హ్యాపీగా ఉన్న సమయంలో ఇలియానా చేసిన ఎమోషనల్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇలియానా అప్పుడప్పుడూ ఆఫర్స్ అందుకుంటూ సినిమాల్లో నటిస్తోంది. ఇలియానా నటించిన లేటెస్ట్ మూవీ దో ఔర్ దో ప్యార్ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఇలియానా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ ఇంటర్వ్యూలో ఇలియానా చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

## దానిలో ఇంత మీనింగ్ ఉందా?



తెలుగు సినీ పరిశ్రమలో మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ టాలెంటెడ్ నటిగా పేరు తెచ్చుకున్న వారిలో ఫరియా అబ్దుల్లా ఒకరు. ఈమె నవీన్ పోలిశెట్టి హీరోగా ప్రియదర్శి , రాహుల్ రామకృష్ణ కీలక పాత్రలలో అనుదీప్ కేవీ దర్శకత్వంలో రూపొందిన జాతి రత్నాలు సినిమాలో నవీన్ పోలిశెట్టి కి జంటగా నటించి మంచి గుర్తింపును సంపాదిం చుకుంది. ఈ సినిమాలో చిట్టి పాత్రలో నటించిన ఈమె తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇక ఆ తర్వాత ఈమెకు తెలుగులో పర్వాలేదు అనే స్థాయి క్రేజ్ ఉన్న ఎన్నో సినిమాలలో అవకాశాలు దక్కాయి. అందులో భాగంగా ఇప్పటికే చాలా సినిమాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్ ను టాలీవుడ్ ఇండస్ట్రీ లో దక్కించుకుంది. ఇది ఇలా ఉంటే తాజాగా ఈ బ్యూటీఅల్లరి నరేష్ హీరోగా రూపొందిన ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ మూవీ మరికొన్ని రోజుల్లోనే విడుదల కాబోతోంది. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో ఈ బ్యూటీ వరుస ఇంటర్వ్యూలలో , టీవీ షో లలో పాల్గొంటూ ఈ సినిమాను ఫుల్ గా ప్రమోట్ చేస్తూ వస్తుంది. అందులో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫరియా తన టాటూ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను చెప్పుకొచ్చింది.

## నేషనల్ క్రష్ తర్వాత ఈమె పేరే వినిపిస్తోంది!

'యానిమల్' సినిమాతో జాతీయ స్థాయిలో మంచి పేరు సంపాదించుకున్న నటి రష్మిక మందన్న. అంతకు ముందు ఆమె చేసిన 'పుష్ప' సినిమా హిందీలో పెద్ద విజయం సాధించటంతో ఆమె పేరు ఒక్కసారిగా మారుమోగింది, ఆమె 'నేషనల్ క్రష్' అయింది. ఇప్పుడు నేషనల్ క్రష్ తరువాత దక్షిణాదికి చెందిన ఇంకో నటి పేరు జాతీయ స్థాయిలో మారుమోగుతోంది. ఆమె మరెవరో కాదు ప్రియమణి. ఎప్పుడో 21 సంవత్సరాల క్రితం 2003లో 'ఎవరే అతగాడు' అనే తెలుగు సినిమాతో చిత్రసీమలోకి ఆరంగేట్రం చేసిన ప్రియమణి తర్వాత 2007లో వచ్చిన తమిళ సినిమా 'పరుత్తివీరన్' లో కార్తీ పక్కన నటించి అందులో ఆమె చేసిన నటనకి గాను జాతీయ ఉత్తమ నటి అవార్డు తీసుకొని తన ప్రతిభా పాటవాలను చాటి చెప్పింది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం సినిమాలో తనదైన శైలిలో నిరూపించుకున్న ప్రియమణి మొదటిసారిగా 'రావణ్' సినిమాతో 2010లో హిందీలోకి ఆరంగేట్రం చేసింది. మణిరత్నం ఈ సినిమాకి దర్శకుడు. ఇందులో బాలీవుడ్ కి చెందిన అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్, గోవిందా లతో పాటు తమిళ సూపర్ స్టార్ విక్రమ్ కూడా నటించారు. ఈ సినిమాతో హిందీలో కూడా తన పేరు నమోదు చేసుకుంది ప్రియమణి. మొదటి సినిమా ఆరంగేట్రం నుంచి ఈరోజు వరకు ప్రియమణి ఎక్కడా బ్రేక్ లేకుండా వరసగా సినిమాలు చేసుకుంటూ వస్తూనే వుంది. చాల తక్కువమంది నటీమణులు ఇలా ఇన్నేళ్ళపాటు వరసగా కెరీర్ లో ఎక్కడా బ్రేక్ లేకుండా సినిమాలు చేసుకుంటూ రావటం. అదీ కాకుండా ఒక తెలుగులోనే కాకుండా, తమిళం, కన్నడం, మలయాళం, హిందీ భాషల్లో తనకు నచ్చిన పాత్రలు చేసుకుంటూ ముందుకు సాగుతోంది ప్రియమణి. ఉత్తమనటిగా జాతీయ అవార్డుతో పాటు ఫిల్మ్ ఫేర్ అవార్డులు, ఇతర రాష్ట్ర అవార్డులు ఎన్నో గెలుచుకుంది. ఈమధ్యనే తెలుగులో 'భామా కలాపం 2' అనే వెబ్ సినిమా చేసి అక్కడ విజయం సాధిచింది. జాతీయ స్థాయిలో 'ఆర్టికల్ 370' సినిమాలో ఐఏఎస్ అధికారి రాజేశ్వరిగా తనదైన శైలిలో నటించి ప్రేక్షకులని ఎంతగానో మెప్పించింది. అలాగే ఇంకో హిందీ సినిమా 'మైదాన్' లో కూడా ఒక మంచి పాత్ర పోషించి జాతీయ స్థాయిలో ఇప్పుడు ప్రియమణి పేరు మారుమోగుతోంది అంటే ఆమె చేస్తున్న కృషి, తాను చేస్తిన్న పాత్రల పట్ల అంకితభావం, తన నటనతో అందరినీ మెప్పించడం.





## స్టార్ హీరో సినిమాలో శ్రీలీల ఐటమ్ సాంగ్?

దర్శకుడు వెంకట్ ప్రభు చిత్రం అంటే చాలా ప్రత్యేకతలు ఉంటాయి. ముఖ్యంగా నటీనటులు ఎక్కువగా ఉంటారు. సాంకేతిక విలువలకు ప్రాముఖ్యత ఉంటుంది. గోట్ చిత్రంలోనూ ఇవి కొనసాగుతున్నాయని చెప్పవచ్చు. నటుడు విజయ్ నటిస్తున్న చివరి చిత్రానికి ముందు చిత్రం గోట్. దీని తరువాత తన 69వ చిత్రం చేసి విజయ్ నటనకు స్వస్తి పలకనున్నారనే టాక్ చాలా కాలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. వెంకట్ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్టెయిన్మెంట్ సంస్థ భారీ ఎత్తున నిర్మిస్తోంది. నటి మీనాక్షి చౌదరి, స్నేహ, లైలా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, వైభవ్, ప్రేమ్జీ, మైక్ మోహన్ తదితరు లు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. గోట్ చిత్రాన్ని సెప్టెంబర్ 5వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా విడుదల చేయనున్నట్లు యూనిట్ వర్గాల సమాచారం. కాగా ఇందులో నటి త్రిష ప్రత్యేక పాత్రలో మెరవనున్నట్లు ఇంతకు ముందు ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడా స్పెషల్ అప్పీరియన్స్ను ఇవ్వడానికి టాలీవుడ్ క్రేజీ నటి శ్రీలీలతో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఇందులో ఈమెకు ప్రత్యేకంగా ఒక పాట కూడా ఉంటుందని తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడలేదన్నది గమనార్హం. ఇదే గనుక నిజం అయితే శ్రీలీల కోలీవుడ్ ఎంట్రీ చిత్రం గోట్నే అవుతుంది. కాగా ఈ అమ్మడు మరో టాప్స్టార్ అజిత్తో జత కట్టడానికి రెడీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో శ్రీలీల కోలీవుడ్పై దండెత్తబోతున్నారన్నమాట. చూద్దాం ఇక్కడ ఈమె ఫ్యూచర్ ఎలా ఉండబోతోందో.

# రిజర్వేషన్ల రద్దే బీజేపీ ఎజెండా

-మొదటి పేజి తరువాయి

చేశారు. అలాగే, అగ్గి పెట్టె, సబ్బు బిల్ల, అగర్ బత్తీలపై కూడా మోదీ జీఎస్టీ విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
కాగా, గాంధీభవన్‌లో బీజేపీపై ఛార్జ్‌షీట్ విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ..'పదేళ్ల బీజేపీ వైఫల్యాలు, కుట్రలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మాపై ఉంది. 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ పదేళ్లలో కేవలం ఏడు లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. రైతుల పోరాటంతో నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్న మోదీ.. పార్లమెంట్ సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది.
ఆర్ఎస్ఎస్ అజెండాను బీజేపీ అమలు పరిచిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డబుల్ ఇంజిన్ పేరిట దేశాన్ని బీజేపీ దోచుకుంటుందన్నారు. 60 లక్షల కోట్ల రూపాయల ప్రభుత్వ రంగ ఆస్తులను కేవలం 6 లక్షల కోట్ల రూపాయలకు కార్పొరేట్ కంపెనీలకు బీజేపీ తెగనమ్మిందని రేవంత్ విమర్శించారు. చార్జ్ షీట్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటుగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తోంది. చేనేత నుంచి కుటీర పరిశ్రమల వరకు జీఎస్టీ పేరుతో దోపిడీకి పాల్పడుతోంది. అగ్గి పెట్టె, సబ్బు బిల్ల, అగర్ బత్తీలపై కూడా మోదీ జీఎస్టీ విధించారు. దేశ ప్రజలపై రూ.168 లక్షల కోట్ల అప్పుల భారం మోపారు. పదేళ్లలో రూ.113 లక్షల కోట్లు అప్పులు తెచ్చి భారత దేశాన్ని తాకట్టు పెట్టారు. 60 ఏళ్లు కాంగ్రెస్ కూడబెట్టిన ఆస్తులను మోదీ పదేళ్లలో కార్పొరేట్లకు కట్టబెట్టారు.
ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లపై బీజేపీ కుట్ర చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ ఎజెండా. ఆర్ఎస్ఎస్ విధానాన్ని బీజేపీ అమలు చేస్తోంది. రిజర్వేషన్ల రద్దు కోసమే 400 సీట్ల మెజారిటీ సాధించాలని ప్రయత్నిస్తున్నారు. 2025లోగా రిజర్వేషన్లను రద్దు చేయాలనే విధానంతో ఆర్ఎస్ఎస్ ఉంది. మొండిగా వ్యవహరించి అయినా సరే రిజర్వేషన్లు రద్దు చేయాలని మోదీ కుట్ర చేస్తున్నారు. ఇందుకు 2/3వ వంతు మెజారిటీ సాధించాలని పన్నాగాలు పన్నుతున్నారు..
జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ స్పష్టంగా ప్రకటించారు. అందుకే దీన్ని అడ్డుకునేందుకు బీజేపీ కుట్ర చేస్తోంది. కాంగ్రెస్‌పై విష ప్రచారం చేసి ఎలాగైనా గెలిచి రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్నారు. బీజేపీకి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్లే. వర్గీకరణ కోసం కొట్లాడిన వారు కూడా ఇప్పుడు బీజేపీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో తెలియడం లేదు. రిజర్వేషన్లు వద్దు.. రిజర్వేషన్లు రద్దు అనుకుంటే మీరు బీజేపీకి మద్దతు ప్రకటించండి. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ వైపు నిలబడొద్దు. ఈ ఎన్నికలు రిజర్వేషన్లు వర్సెస్ రిజర్వేషన్లు రద్దుగా జరగబోతున్నాయి' అని కామెంట్స్ చేశారు
దేవుడి పేరు చెప్పే బీజేపీ అగరబత్తీలపై కూడా జీఎస్టీ వేశారు
ఆర్ఎస్ఎస్ భావజాలం, బీజేపీ విధానం రిజర్వేషన్లు రద్దు చేయడమే అని.. ఆర్ఎస్ఎస్ ఆలోచనను దేశంపై రుద్దాలనే కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... రిజర్వేషన్లు రద్దు కోసం మోదీ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వంద సంవత్సరాల్లో రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఆర్ఎస్ఎస్ కంకణం కట్టుకుందన్నారు. తమకి మెజారిటీ వస్తే రిజర్వేషన్లు తీసేయడం సులభమని మోదీ అనుకుంటున్నారని... ప్రధాని దేశాన్ని మోసం చేశారని దుయ్యబట్టారు. డబుల్ ఇంజిన్ అంటే అదానీ, ప్రధాని అంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లలో కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు.
ఆ 14 మంది కంటే మోదీ చేసిన అప్పులే ఎక్కువ...
పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారన్నారు. పదేండ్ల మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు. నల్లధనం తెస్తానన్న మోదీ పది పైసలు కూడా తేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 55 రూపాయల పెట్రోల్.. మోదీ వచ్చాక రూ.110 చేశారన్నారు. జీఎస్టీ పేరుతో మోదీ దోపిడీ చేశారని మండిపడ్డారు. దేవుడి పేరు చెప్పే బీజేపీ అగరబత్తీలపై కూడా జీఎస్టీ వేశారన్నారు. చిన్న పిల్లల పెన్సిల్, రబ్బర్‌లపై కూడా జీఎస్టీ వేశారంటూ ఆగ్రహించారు. 14 మంది ప్రధాన మంత్రులు చేసిన అప్పుల కంటే.. మోదీ ఒక్కడే డబుల్ అప్పులు చేశారన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు అన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు అమ్మేశారన్నారు. దేశాన్ని తప్పకుండా ఎక్స్ రే తీస్తామన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు.
ఓబీసీ రిజర్వేషన్లు 27 శాతాన్ని 50 శాతానికి పెంచుతారనేదే బీజేపీ భయమన్నారు. మండల్ ఉద్యమానికి వ్యతిరేకంగా బీజేపీ కమండల్ ఉద్యమాన్ని తెచ్చిందన్నారు. బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్లు తీసేయడానికి ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. కొందరు స్థానిక రాజకీయాల కోసం రిజర్వేషన్లు తీసేయడానికి సిద్ధమైన బీజేపీకి మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్లు కావాలా? వద్దా అనే దానికి ఈ ఎన్నికలు రెఫరెండమని తెలిపారు. రిజర్వేషన్లు ఉండాలి అనేవాళ్ళు కాంగ్రెస్‌కు ఓటేయాలని.. వద్దు అనేవాళు ళ్ళ బీజేపీకి ఓటేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారు..

-మొదటి పేజి తరువాయి

తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
తెలంగాణలో కనీసం 12 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా 400కు పైగా స్థానాల్లో కమలాన్ని వికసింపజేయాలని కోరారు. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు.
సిద్ధిపేట జిల్లా కేంద్రం డిగ్రీ కాలేజీ మైదానంలో 'బీజేపీ విశాల జన సభ' లో అమిత్ షా మాట్లాడుతూ..' గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కోర్టు వివాదంలో గెలిచి.. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళు తున్నారని తెలిపారు.. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉందన్న అమిత్ షా.. మజ్లిస్‌కు భయపడటం వల్లే బీఆర్ఎస్, కాంగ్రెస్ నిర్వహించడం లేదని దుయ్యబట్టారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తామని చెప్పారు.



మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్ట్ పేరుతో గ్రామాలు ఖాళీ చేయించిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, బీర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిదేనని విమర్శించారు రఘునందన్ రావు. కేసీఆర్ కాళ్ళు మొక్కినందుకు వెంకట్రామిరెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చాడని మండిపడ్డారు. 3 సంవత్సరం కాలంలో నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వని ఆయన.. ఇప్పుడు100 కోట్ల రూపాయల పెట్టి అభివృద్ధి చేస్తా అని చెప్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడుగులకు మడుగులు వత్తే అధికారులు లేక హరీష్ రావు సిద్దిపేట నియోజకవర్గంలో పర్యటించడం లేదని విమర్శించారు.

**అంతా మోదీనే చేస్తున్నారు!**

కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. తెలంగాణలో 12 స్థానాల్లో బీజేపీని గెలిపించాలి. అయోధ్యలో రామమందిరం కోసం మోదీ కృషి చేశారు. మజ్లిస్‌కు భయపడటం వల్లే బీఆర్ఎస్, కాంగ్రెస్ విమోచన దినోత్సవం నిర్వహించట్లేదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు తీసుకువస్తాం. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకతాటిపై నడుస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో మునిగిపోయాయి. కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారు' అని అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు.

**ప్రధాని వచ్చేస్తున్నారు..!**

ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 30న ప్రధాని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆంధోల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం, శేరిలింగంపల్లి పరిధిలోని ఐటీ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మే-03న వరంగల్ పార్లమెంటు పరిధిలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. అలాగే, నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల కోసం సంయుక్తంగా నిర్వహించే మరో సభకూ హాజరవుతారు. 4న నారాయణపేట, వికారాబాద్‌లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

# యాత్రలో జనసమీకరణపై మల్లాగుల్లాలు

-మొదటి పేజి తరువాయి

గడువు ముగుస్తుది. పొలంబాట, రోడ్ షోలు, కార్నర్ మీటింగులు చేయాలని కేసీఆర్ అనుకుంటు న్నారు. ముగింపు సభను సిద్దిపేటలో నిర్వహిస్తారు. పార్టీ పెట్టిన తర్వాత ఎప్పుడూ ఎదుర్కోనంత క్లిష్టమైన పరిస్థితుల నేపథ్యంలో రెండు జాతీయ పార్టీలను ఢీకొట్టబోతున్నారు. నిజానికి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే జరుగుతోందన్న అభిప్రాయం ఉంది. ఈ క్రమంలో ఆ రెండు పార్టీల మధ్య బీఆర్ఎస్ మరింతగా నలిగిపోతోంది. రాష్ట్ర ఎన్నికల్లోనే పట్టించుకోని ఓటర్లు.. పార్లమెంట్ ఎన్నికల్లో పట్టించుకుంటారా అన్న ఆందోళన గులాబీ శ్రేణుల్లో ఉంది. కేసీఆర్ తుంటి గాయంతో గట్టిగా నిలబడలేని, నడవలేని పరిస్థితుల్లో ఉన్నారు. అయినా ఆయనకు తప్పడం లేదు. కేటీఆర్ ప్రచారభారాన్ని మోసేంత నేతగా మారలేదు. హరీష్ రావు మెదక్ కు పరిమితం అయ్యారు. మొత్తంగా కేసీఆర్‌కు ప్రచారం ప్రారంభించి పూర్తి చేయడం ఓ సవాలే.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి అగ్నిపరీక్షను ఎదుర్కొంటోంది. పదేండ్లు రాష్ట్రాన్ని ఏకచత్రాధిపత్యంతో పాలించిన కేసీఆర్ తన రాజకీయ జీవితంలో ఎన్నడూ లేనంత ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి కోలుకోకముందే లోక్ సభ ఎన్నికలు పార్టీ మనుగడకే సవాల్ విసురుతున్న పరిస్థితి ఉంది. లోక్ సభ ఎన్నికల్లో గణనీయ ఫలితాలు సాధించని పక్షంలో పార్టీ ఉనికి ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రం సిద్ధించిన అనంతరం అప్రతిహతంగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నది బీఆర్ఎస్. మూడోసారి అనూహ్యంగా పరాజయం పాలయ్యింది. తీవ్రమైన ఓటమి నుంచి కోలుకోకముందే నాలుగు నెలల స్వల్పకాలంలోనే పార్లమెంట్ ఎన్నికలు ముంచుకురావడం సవాల్‌గా మారింది. నిజానికి ఇలా రావడం గతంలో కేసీఆర్ వ్యూహమే. అప్పట్లో ప్లస్ అయిందేమో కానీ ఇప్పుడు మైనస్‌గా మారుతోంది.కేసీఆర్ కుమార్తె కవిత ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంలో ఇరుక్కోవడం అసెంబ్లీ ఎన్నికల ముందు ఎజెండా కాగా, ఎన్నికల తర్వాత రాద్ధాంతంగా మారింది. కవిత అరెస్టు, జైలు బీఆర్ఎస్‌ను ఇబ్బందుల్లోకి నెట్టాయి. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మెడకు చుట్టుకుంటోంది. కాళేశ్వరం సహా ఇతర అవినీతి స్కాములను కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు తీస్తోంది. ఇలా ఇబ్బందికరమైన వాతావరణం నెలకొనగా గోరుచుట్టుపై రోకలిపోటులా పార్టీ నుంచి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వలసపోవడం జరుగుతోంది. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలకు పెద్ద సంఖ్యలో సాగుతున్న వలసలు గులాబీ నాయకత్వానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో కేసీఆర్ బస్సు యాత్ర పెద్ద సాహసమే అవుతుంది. 17 ఎంపీ స్థానాలకుగానూ ముగ్గురు సిట్టింగులకు బీఆర్ఎస్ అధినేత అవకాశం కల్పించారు. ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ స్థానాలు సిట్టింగులకు ఇచ్చారు. కరీంనగర్ సీటు గత ఎన్నికల్లో పోటీచేసిన బీ వినోద్ కుమార్‌కు దక్కింది. ఇక మిగిలిన 13 స్థానాల్లో కొత్తవారిని బరిలో దింపారు. ఓడిపోయే స్థానానికి పోటీ ఎందుకనే అభిప్రాయంతో పలువురు నేతలు ఉన్నారన్న చర్చలు నడిచాయి. వలసలను నివారించేందుకు బుజ్జగింపులు చేసినా ప్రయోజనం లేకుండా పోతోంది. చేవెళ్ళ టికెట్ రంజిత్ రెడ్డికి ముందుగా డిక్లేర్ చేసినప్పటికీ ఆ పార్టీని కాదంటూ అధికార కాంగ్రెస్‌లో చేరిపోయి పోటీకి సిద్ధమయ్యారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పార్టీ మారుతున్నారని తెలిసి ఆయనను బలవంతంగా కేసీఆర్ దగ్గరికి తీసుకెళ్ళి బుజ్జగించినా ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. అంతేకాదు, వరంగల్ ఎంపీ అభ్యర్థి మారిపోయారు. ఇప్పుడు కొత్తవారికి అవకాశం ఇవ్వడంతో సీనియర్లు గుర్రుగా ఉన్నారు. ఇప్పటికే కొంతమంది పెట్టెబేడా సర్దేసుకుని కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఉన్న ఆ కొందరు నేతలు లోన రగిలిపోతున్నారు. ఇప్పుడు వాళ్లంతా కోవర్టులుగా పనిచేయాలని భావిస్తున్నట్టు టాక్. అంతేకాదు కేసీఆర్ బస్సు యాత్రలో భాగస్వామ్యం కాకూడదని, జనసమీకరణ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. పార్టీలో ఉన్న మరికొందరు నేతలు ఒకరితో ఒకరికి గిట్టక గ్రూపులు కడుతున్నారు. పైగా, జనసమీకరణకు తగినన్ని నిధులు కావాలి. జనం రాకపోతే నవ్వులపాలవ్వాల్సి వస్తుంది. ఇటీవల రైతు సమస్యలపై పర్యటనలు చేసిన కేసీఆర్‌కు ప్రతిచోటా జనం లేకపోవడం కనిపించింది.

## తెలంగాణలో మరో ఎన్నికల షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్:** ఖమ్మం-వరంగల్-నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. మే 2వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఈసీ తెలిపింది. మే 9వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, మే 10న నామినేషన్ల పరిశీలన, మే 13న ఉపసంహరణకు చివరి తేదీగా ఈసీ పేర్కొంది. మే 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, జూన్ 5న కౌంటింగ్ జరుగుతుందని ఎన్నికల కమిషన్ వెల్లడించింది.

**ఉప ఎన్నిక షెడ్యూల్..**

మే 2వ తేదీన ఈసీ నోటిఫికేషన్ విడుదల.
మే 9వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ.
మే13న నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ.
మే 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.
జూన్ 5న ఓట్ల లెక్కింపు

## 17 లోక్ సభ స్థానాలకు 547 నామినేషన్లు

తెలంగాణలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. 17 లోక్ సభ స్థానాలకు గాను 547 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 18న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ ఈరోజు ముగిసింది. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు డమ్మీ అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు కూడా చాలామంది నామినేషన్లు దాఖలు చేశారు. రేపు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ... 29వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. మే 13న పోలింగ్, జూన్ 4న ఎన్నికల ఫలితాలు రానున్నాయి. ఖమ్మం లోక్ సభ స్థానానికి 29 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక్ సభ స్థానాలకు 120కి పైగా నామినేషన్లు వచ్చాయి. ఈరోజు చివరి రోజు... దీనికి తోడు మంచి రోజు కావడంతో ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యాయి. కొంతమంది అభ్యర్థులు రెండు లేదా మూడు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగనుంది. ఇక్కడి నుంచి 13 నామినేషన్లు దాఖలయ్యాయి.

## రేపు గన్‌పార్క్ వద్ద తేల్చుకుందాం..
## రేవంత్‌కు హరీష్ రావు కౌంటర్



మెదక్ : ఆగస్టు 15లోగా రుణామాఫీ పక్కా చేస్తామని, రాజీనామా లేఖతో సిద్ధంగా ఉండాలంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. రేపు(శుక్రవారం) ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ముందు ఉన్న అమరవీరుల స్థూపం దగ్గరకి తన రాజీనామా లేఖతో వస్తా..నువ్వు వస్తావా? అని మరోసారి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో నిర్వహించిన ర్యాలీలో హరీష్‌రావు పాల్గొని ప్రసంగించారు. 'ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానన్నది నిజమైతే, బాండ్ పేపర్ మీద రాసిచ్చిన గ్యారెంటీలు అమలు చేసే మాట నిజమైతే.. గన్ పార్క్ వద్దకు రా. రాజీనామా లేఖలను మేధావుల చేతుల్లో పెడుదాం. ఆగస్టు 15 లోగా రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే నా రాజీనామా లేఖను తీసుకెళ్లి స్పీకర్‌కు ఇస్తారు. ఒక వేళ అమలు చేయకపోతే నీ రాజీనామా లేఖ గవర్నర్‌కు ఇస్తారు. నువ్వు దానికి సిద్ధమా అని అడుగుతున్నా. దమ్ముంటే రా. మాట మీద నిలబడే వ్యక్తివి అయితేరా.. నువ్వు రాకపోతే తోక ముడిచినట్టే' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రెండు రోజుల్లో కాళేశ్వరం
## ప్రాజెక్టు అవకతవకలపై పేపర్ ప్రకటన



కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై నిర్మాణ సంస్థలతో పాటు అవసరమైతే సంబంధిత రాజకీయ నేతలకు కూడా నోటీసులు ఇస్తామని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ అన్నారు. అవసరమైతే కేసీఆర్‌ను పిలిచి ఈ ప్రాజెక్టుపై తమకు కావాల్సిన సమాచారం సేకరిస్తామన్నారు. ఆయన గురువారం హైదరాబాద్‌లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెండు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పేపర్ ప్రకటన ఇచ్చి ఆ తర్వాత దీనిపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతామన్నారు. నిపుణుల అభిప్రాయాలు తీసుకొని విచారణ జరుపుతామన్నారు. ఎన్డీఎస్ఏ, విజిలెన్స్, కాగ్ రిపోర్టులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇంజినీర్లు, ఎన్డీఎస్ఏ అథారిటీతోనూ సమావేశం అవుతామన్నారు. టెక్నికల్ అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారిస్తామన్నారు. బ్యారేజీతో సంబంధం ఉన్న అందరితో కలుస్తామన్నారు. మేడిగడ్డ బ్యారేజీ వద్దకు వెళ్లి పరిశీలిస్తామన్నారు. నివేదికల ఆధారంగా విచారణ కొనసాగుతుందన్నారు.

## విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు

**హైదరాబాద్ :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే.. కానీ, హైదరాబాద్ మహానగరం పరిధిలోని పలు వార్డులలో ముఖ్యంగా పాతబస్తీ పరధిలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందా లేదా అనే అనుమానం కలుగుతుంది. ఎన్నికల కోడ్ పుణ్యమా అని బెల్ట్ దందా లాభసాటిగా ఉండడంతో గతంలో కేవలం కిరాణా షాపులు మాత్రమే నిర్వహించేవారు కూడా నిబంధనలకు విరుద్ధంగా వార్డులలోని కిరాణా షాపుల్లో శీతల పానీయాలకు తోడుగా కొత్తగా బెల్ట్ దందా షురూ చేయడం గమనార్హం. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపుల్లో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందని పేర్కొంటున్నారు. దీంతో యువత మద్యానికి బానిసలుగా మారి తాగిన మైకంలో గొడవలకు దిగుతున్నారని.. బెల్టు దుకాణాల మధ్య ఉన్న ఇండ్ల యజమానులు ఆరోపిస్తున్నారు. ఇలా నగరంలోని బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న చర్యలు మాత్రం సున్నాఅని అంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వైన్స్ షాపుల నుండి పట్టణంలోని బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యధేచ్చగా మద్యం సరఫరా చేస్తూ ప్రతి గల్లీల్లో కూడా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.